


# విజయభాను




విశాఖపట్నం, గురువారం 02-01-2020 | VIJAYABHANU DAILY ✱ VISAKHAPATNAM | సంపుటి : 43 సంచిక : 99 పేజీలు : 8 వెల : 1 రూపాయి

## రైతులకు మోడీ కొత్త సంవత్సర కానుక

న్యూఢిల్లీ: 6 కోట్ల మంది రైతులకు గుడ్‌న్యూస్! పీఎం కిసాన్ స్కీం కింద ఏడాదికి రూ.6,000 కేంద్ర ప్రభుత్వం రైతులకు పెట్టుబడి సాయంగా అందిస్తోంది. దీనిని మూడు విడతల్లో ఒక్కో విడతకు రూ.2,000 అందిస్తోంది. ప్రధాని మోడీ రైతులకు ఈ పెట్టుబడి కానుకను నూతన సంవత్సర సందర్భంగా జనవరి 2, 2020న అందించనున్నారు. జనవరి 2 దేశవ్యాప్తంగా 6వేల మంది రైతుల బ్యాంకు అకౌంట్లలో డబ్బులు క్రెడిట్ కానున్నాయి. అంటే వీరి అకౌంట్లలో రూ.12,000 కోట్లు జమ అవుతున్నాయి. కొత్త ఏడాది కానుకగా ప్రధాని నరేంద్ర మోడీ ఈ నిధులను విడుదల చేయనున్నారు. పాన్-బ్యాంకు అకౌంట్ లింక్ తప్పనిసరి.. పాన్-బ్యాంకు అకౌంట్ లింక్ తప్పనిసరి.. డిసెంబర్ 1వ తేదీ నుంచి తదుపరి ఇన్‌స్టాల్‌మెంట్ అమౌంట్ రైతులకు క్రెడిట్ కాలేదు. 2019 చివరి విడత రూ.2,000 రైతులకు అందించనున్నారు. ఆధార్ కార్డుతో బ్యాంకు అకౌంట్ లింక్ చేసిన రైతులకు మాత్రమే పీఎం కిసాన్ నిధులు వస్తాయి. ఆరున్నర కోట్ల మంది రైతులు ఆధార్ - బ్యాంకు అకౌంట్ లింక్ చేసుకున్నారు. వీరికి ప్రయోజనం చేకూరనుంది. 14 కోట్ల మందికి ప్రయోజనం కానీ... 14 కోట్ల



మందికి ప్రయోజనం కానీ... మొత్తంగా 14 కోట్ల మంది రైతులు పీఎం కిసాన్ స్కీమ్ బెనిఫిట్స్ పొందే అర్హత కలిగినవారు ఉన్నారని అంచనా. డిసెంబర్ 29 నాటికి కేంద్రానికి తరువాయి 2లో..

## రూ. 15కే కిలో ఉల్లి..

అమరావతి: 2019లో ఉల్లి ధరలు కన్నీరు పెట్టించాయి. ముఖ్యంగా గత ఏడాది చివరి రెండు నెలల్లో ఉల్లి ధరలు భారీగా పెరిగాయి. ఇప్పటికి ఉల్లి ధరలు సామాన్యుడికి అందుబాటులో లేవు. దీంతో వంటకాల్లో ఉల్లిని తగ్గిస్తున్నారు. ఉల్లి ధరలను తగ్గించడం కోసం ఎగుమతులను నిలిపేసిన కేంద్రం.. విదేశాల నుంచి ఉల్లిని దిగుమతి చేసుకుంటోంది. ఏపీ, తెలంగాణ ప్రభుత్వాలు రైతు బజార్ల ద్వారా సబ్సిడీ ధరలకు ఉల్లిపాయలను ప్రజలకు అందిస్తున్నాయి.

ఏపీ ప్రభుత్వం కూడా మంగళవారం వరకు కిలో ఉల్లిని రూ.25కే విక్రయించింది.

## ‘థాంక్యూ సీఎం’..

### ఈ విలీనం చరిత్రాత్మకం



విజయవాడ : విలీన ప్రక్రియ పూర్తి కావడంతో ఆర్టీసీ కార్మికులు నేటి నుంచి ప్రభుత్వ ఉద్యోగులుగా మారారు. ఈ నేపథ్యంలో ఆర్టీసీ ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా ముఖ్యమంత్రి కృతజ్ఞత సభలు నిర్వహిస్తున్నారు. విజయవాడలో జరిగిన ‘థాంక్యూ సీఎం’ కార్యక్రమంలో రవాణా మంత్రి పేర్ని నాని, ఎమ్మెల్యేలు మల్లాది విష్ణు, రక్షణ నిధి, జగన్మోహన్‌రావు, ఏపీఎస్ ఆర్టీసీ ఎండీ క ృష్ణ బాబు, వైఎస్సార్ ట్రేడ్ యూనియన్ నాయకులు గౌతమ్‌రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆర్టీసీ ఎండీ కృష్ణ బాబు మాట్లాడుతూ.. ‘ఇది ఒక కొత్త అధ్యాయం. విలీన ఆద్యులు సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు. తన పాదయాత్ర సమయంలో ఆర్టీసీ కార్మికుల జీవన స్థితిగతులు తెలుసుకున్న నాయకులు వైఎస్ జగన్ 2019, జూన్ 10న తొలి కేబినెట్ మీటింగ్‌లోనే విలీన ప్రక్రియ గురించి ప్రస్తావించారు. విలీన ప్రక్రియపై ఎక్స్‌పర్ట్ కమిటీ వేసి కమిటీ నివేదిక ద్వారా నిర్ణయం తీసుకున్నారు. ఆర్టీసీ విలీనాన్ని నూతన సంవత్సర కానుకగా ఇవ్వడం తరువాయి 2లో..



## ఒన్ నేషన్.. ఒన్ రేషన్ షురూ..

న్యూఢిల్లీ : ఒక దేశం-ఒకే రేషన్ కార్డు సదుపాయాన్ని కేంద్ర ప్రభుత్వం ఏపీ, తెలంగాణ సహా 12 రాష్ట్రాల్లో బుధవారం ప్రారంభించింది.

నూతన సంవత్సరం తొలిరోజున ఏపీ, తెలంగాణా, గుజరాత్, మహారాష్ట్ర, హరియాణ, రాజస్థాన్, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, గోవా, జార?ండ్, త్రిపురల్లో ప్రారంభించింది.

ఈ 12 రాష్ట్రాల్లో ప్రజాపంపిణీ వ్యవస్థ లబ్ధిదారులు వారు ఏ రాష్ట్రంలో నివసిస్తున్నా తమ రేషన్ వాటాను పొందే వెసులుబాటు అందుబాటులోకి వచ్చింది. 2020 జూన్ నాటికి దేశంలోని అన్ని రాష్ట్రాలను ఒన్ నేషన్..ఒన్ రేషన్ సదుపాయానికి అనుసంధానిస్తారు.

ఈ సదుపాయం కింద నూతన ఫార్మాట్‌లో రేషన్ కార్డును రూపొందించాలని కేంద్రం రాష్ట్రాలను ఆదేశించింది.

జూన్ 1, 2020 నుంచి నూతన రేషన్ కార్డులు అందుబాటులోకి వస్తాయి. వివిధ రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలు జారీ చేసే రేషన్ కార్డులు ఇక స్టాండర్డ్ ఫార్మాట్‌లో ఉంటాయి.

## సీఎం జగన్‌కు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనాలు



వార్త 8తలో..

## ఇళ్ల స్థలాలకు భూసేకరణ వేగవంతం చేయాలి

### ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

విశాఖపట్నం: పేదలందరికీ ఇల్లు పథకంలో భూసేకరణ వేగంగా పక్కాగా చేయాలని ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్ రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో భూసేకరణపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ వీలైనంతవరకూ ప్రభుత్వ భూమిని సేకరించాలి అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం వద్ద ఉన్న భూమితో సహా వివిధ సంస్థల వద్ద నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వం ఇచ్చిన భూమిని కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఇల్లు లేని నిరుపేదలకు గృహ నిర్మాణం కొరకు ప్రభుత్వం 1.5 సెంట్ల భూమిని ఉగాది నాడు పంపిణీ చేయనుందని తెలిపారు. గ్రామానికి దగ్గరగా సామాజిక, మౌలిక వసతులు అందుబాటులో ఉండే స్థలాలను గుర్తించాలన్నారు. భూసేకరణ చట్టంలో ఉన్న ప్రజా ప్రయోజనాల కొరకు అనే అంశాన్ని దృష్టిలో పెట్టుకుని పేదలకు మేలు చేసే విధంగా వ్యవహరించాలన్నారు. ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన నవరత్నాలు పథకం బడుగు బలహీన వర్గాల ఆర్థిక పురోభివృద్ధికి, సామాజిక అభ్యన్నతికి దోహదం చేసేలా అధికారులు కృషి చేయాలన్నారు. తాసిల్దార్ లు ప్రభుత్వ ప్రతినిధులుగా ప్రజా సంక్షేమం కొరకు ఆలోచించాలన్నారు. విద్య వైద్య సంస్థలు, దేవాలయ, మత సంస్థలకు చెందిన భూములను తప్ప మిగిలిన సంస్థలకు ఇదివరలో ఇచ్చిన భూములను



తిరిగి తీసుకొనవచ్చును అని చెప్పారు. అయితే వివాదంలో ఉన్న స్థలాలను కూడా సేకరించవచ్చు అన్నారు. వాలంటీర్ల ను సమర్థంగా పూర్తిస్థాయిలో వినియోగించు కోవాలన్నారు. లబ్ధిదారుల గుర్తింపు, ప్రజాభిప్రాయ సేకరణ తో పాటు ప్రభుత్వ పథకాల అమలు, ప్రభుత్వ చర్యలను గూర్చి అవగాహన కల్పించేందుకు వాలంటీర్లను ఉపయోగించుకోవాలన్నారు. ఆ విషయంలో అధికారులు వ్యక్తిగత శ్రద్ధతో స్వయంగా పరిశీలించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

జిల్లా కలెక్టర్ వి.వినయ్ చంద్ మాట్లాడుతూ 22ఎ కి సంబంధించిన భూములలో సి కేటగిరీ తప్ప ఏ బి డి ఈ కేటగిరీలలో ఇచ్చిన తరువాయి 2లో..




### రాష్ట్ర ప్రజలందరూ

## సుఖ:సంతోషాలతో ఉండాలి

### ఏపీ రాజ్‌భవన్‌లో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

విజయవాడ : రాజ్‌భవన్‌లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. చిన్నారులు గవర్నర్ విశ్వభూషణ్ హరి చందన్‌కు పుష్పగుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, డాలర్ శేషాద్రిలు రాజ్‌భవన్‌లో గవర్నర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. గవర్నర్ విశ్వభూషణ్‌కు టీటీడీ అర్చకులు ఆశీర్వచనాలు అందజేశారు. అంతకు ముందు గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్.. రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కొత్త ఏడాదిలో రాష్ట్ర ప్రజలందరికీ సుఖ సంతోషాలు కలగాలని ఆకాంక్షించారు. అందరూ అభివ ృద్ధి సాధించాలని, జగన్నాథస్వామి, తిరుమల వెంకటేశ్వరస్వామి, కనకదుర్గమ్మ చల్లని దీవెనలతో రాష్ట్రమంతటా శాంతి సామరస్యాలు వెల్లివిరియాలని కోరుకుంటున్నట్టు తెలిపారు.





# చోడవరంలో ఘనంగా ఆంగ్ల సంవత్సర వేడుకలు

- స్వయంభూ విఘ్నేశ్వరునికి భక్తులు ప్రత్యేక పూజలు - కార్యకర్తలతో కోలాహలంగా మారిన వైసీపీ టీడీపీ కార్యాలయాలు

- ఎమ్మెల్యే ధర్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజుకు అభిమానుల అభినందనలు



ఎమ్మెల్యే ధర్మశ్రీని అభినందిస్తున్న గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు తదితరులు



మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజును గజమాలతో సత్కరిస్తున్న మాజీ జెడ్.పీటీసీ సభ్యులు కనిశెట్టి సత్యారాజు వేగి శ్రీను తదితరులు

చోడవరం : మండలంలోని ఆంగ్ల సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉదయం నుంచి నూతన సంవత్సర సందడి మొదలైంది. స్థానిక స్వయంభూ విఘ్నేశ్వరుని అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కొత్త సంవత్సరం సందర్భంగా స్థానిక వై.సిపీ, టీడీపీ కార్యాలయాలు అభిమానులు, కార్యకర్తలతో కోలాహాలంగా మారాయి. ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీకి శుభాకాంక్షలు తెలిపేందుకు నియోజకవర్గ నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివచ్చి పూలబొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ ఎం.డి. వి.సన్యాసినాయుడు, గోవాడషుగర్ ఫ్యాక్టరీ వర్కర్సు గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, రాయి సూరిబాబు, కనిశెట్టి ఈశ్వరరావు, పి.ఎస్.నాయుడు, వై.సిపీ నాయకులు శరగడం సిమ్మునాయుడు, శరగడం నాగేష్, తదితరులు పాల్గొని ఎమ్మెల్యేకు అభినందనలు తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కె.ఎస్.ఎన్.ఎస్.రాజు కార్యాలయం టీడీపీ నాయకులు, కార్యకర్తలతో సందడిగా మారింది. స్థానిక మాజీ జెడ్.పీటీసి సభ్యులు, టీడీపీ నాయకులు కనిశెట్టి మత్స్యరాజు,టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డేడ నాగ గంగాధర్, పార్టీ నాయకులు వేగి శ్రీనివాసరావు,ఏడువాక లక్ష్మణకుమార్, దొడ్డి కిశోర్, కోటవీధి టీడీపి సీనియర్ నాయకులు ముడుసు గోవింద, జెట్టి మాణిక్యం, శేమునాపల్లి టీడీపీ నాయకులు శరగడం శ్రీనివాసరావు, ఉమాదేవి దంపతులు, వెంకన్నపాలెం మాజీ సర్పంచ్ కేదారిశెట్టి గుప్తా, నర్సాపురం నాయకులు ఆడారి వెంకట అప్పారావు, వేగి ముత్యాలనాయుడు, దాడి ప్రసాద్ తదితరులు గజమాలతో కె.ఎస్.ఎన్.ఎస్.రాజును సత్కరించారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ మాజీ ఛైర్మన్ గూనూరు మళ్ళు నాయుడు, మాజీ ఎంపీపీలు గూనూరు పెదబాబు, గూనూరు కొండతల్లిని పలువురు అభిమానులు కలసి పూలబుక్కేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. గోవాడలో స్థానిక వై.సి.పీ నాయకులు ఏడువాక సత్యారావు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ధర్మశ్రీకి ఘన స్వాగతం పలికారు.

విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి తులసీరావు, సి.ఈవో ఆడారి ఆనంద్ కుమార్, మాజీ మంత్రి దాడి వీరబద్రరావునుకు డెయిరీ డైరెక్టర్ దాడి గంగరాజు తదితరులు అభినందించారు. అనకాపల్లి ఎం.పీ. భీశెట్టి వెంకట సత్యవతి, విష్ణుమూర్తి దంపతులను గోవాడ షుగర్ ఫ్యాక్టరీ గుర్తింపు యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు యూనియన్ నాయకులతో కలసి పూలబుకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.

## మొదటి పేజీ తరువాయి

### 'థాంక్యూ సీఎం'.. ఈ విలీనం చరిత్రాత్మకం

చరిత్రాత్మక'అన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ.. ఆర్టీసీ ఉద్యోగుల గుండెల్లో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చిరస్థాయిగా నిలిచిపోతారు. చంద్రబాబు ఐదేళ్ల పాలనలో ఆర్టీసీ చనిపోయేలా చేశారు. సీఎం జగన్ ఆర్టీసీకి జీవం పోశారు. కార్మికుల, కర్షకులకు నచ్చిన పాలన అందిస్తున్న ముఖ్యమంత్రి జగన్ ప్రైవేటు బస్సులను కట్టిడి చేసేందుకు చర్యలు చేపట్టాలి. అప్పుడే ఆర్టీసీ మనుగడ సాగిస్తుంది'అన్నారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వం లో విలీనం చేయడం సాహసోపేత నిర్ణయమని ఎమ్మెల్యే రక్షణ నిధి అన్నారు.

## రైతులకు మోడీ కొత్త సంవత్సర కానుక

9.2 కోట్ల మంది రైతుల డేటా అందింది. పశ్చిమ బెంగాల్లో 70 లక్షల మంది రైతులు ఉన్నారు. మమతా బెనర్జీ ప్రభుత్వం పీఎం కిసాన్ స్కీంకు నో చెబుతోంది. ఉత్తర ప్రదేశ్ నుంచి 2.4 కోట్ల రైతులకు గాను 2 కోట్ల మంది రైతుల డేటా అందింది. రూ.75వేల కోట్లలో 40 శాతం మిగులు! రూ.75వేల కోట్లలో 40 శాతం మిగులు! కేంద్ర ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.75,000 కోట్లు కేటాయించింది. వివిధ కారణాల వల్ల ఇందులో రూ.45,000 కోట్లు మాత్రమే రైతుల అకౌంట్లలో క్రెడిట్ అవుతుండగా, దాదాపు 40 శాతం బడ్జెట్ నిధులు మిగలనున్నాయి. నవంబర్ 30 వరకు కేంద్రం రూ.35,955.66 కోట్లు రైతుల అకౌంట్లలోకి ట్రాన్స్ఫర్ చేసింది. ఇప్పుడు మరో రూ.12 కోట్లకు పైగా ట్రాన్స్ఫర్ చేయనుంది.

### ఇళ్ల స్థలాలకు భూసేకరణ వేగవంతం చేయాలి ముఖ్యమంత్రి ప్రిన్సిపల్ కార్యదర్శి ప్రవీణ్ ప్రకాష్

భూములను తిరిగి తీసుకో వచ్చని చెప్పారు. లఘు పరిశ్రమల నిమిత్తము ఇచ్చిన భూములు చాలా వరకూ నిరుపయోగంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందన్నారు. తాసిల్దార్ల కు తమ మండలంలో ఉన్న భూములు అన్నింటి గురించి తెలిసి ఉండాలన్నారు. వీలైనంత వరకు ప్రభుత్వ భూమిని సేకరించాలని ప్రభుత్వ భూమిలేని చోట్ల, అవసరాలకు తగ్గట్టుగా అందుబాటులో గా ఉన్న భూములను కూడా గుర్తించవచ్చు అన్నారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం. వేణుగోపాల రెడ్డి, పాడేరు సబ్ కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రతిష్ట, డి ఆర్ వో ఎం. శ్రీదేవి, ఆర్డీవోలు పెంచల కిషోర్, సీతారామారావు, శివ జ్యోతి, డిఆర్డిఏ పిడి వి విశ్వేశ్వరరావు జిల్లాలో పిల్లర్లు డిప్యూటీ తాసిల్దారు సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

### రూ. 15కే కిలో ఉల్లి..

బయటి మార్కెట్లో ఎక్కువ ధరలకు కొనుగోలు చేసి.. సామాన్యుడిపై భారం పడకుండా జాగ్రత్త వహించింది. గత కొద్ది రోజులుగా ఉల్లి ధరలు మెల్లగా తగ్గుముఖం పడుతున్నాయి. దీంతో ఓ దశలో హెూల్‌సేల్‌గానే రూ.100 దాటిన ఉల్లి ధర ఇప్పుడు రూ.60కి లభిస్తోంది. నూతన సంవత్సర కానుకంగా జగన్ సర్కారు కిలో ఉల్లిపాయలను రూ.25కు బదులుగా రూ.15 చొప్పున విక్రయిస్తోంది. రాష్ట్రంలో 130 రైతు బజార్లు ఉండగా.. 101 రైతు బజార్లలో జనవరి 1 నుంచి కిలో ఉల్లిని రూ.15కే అందిస్తున్నారు. కడప రైతుల నుంచి కిలో రూ.50 చొప్పున ఉల్లిని కొనుగోలు చేసిన ప్రభుత్వం.. రూ. 15కే సామాన్యులకు విక్రయిస్తోంది. ఇందుకోసం రోజుకు 50 టన్నుల ఉల్లిని తెప్పించనున్నారు. విదేశాల నుంచి వచ్చే ఉల్లిని మాత్రం కిలో రూ.25కే విక్రయించే అవకాశం ఉంది.

## ఈ నెల 8న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

### సిఐటియు జిల్లా కార్యదర్శి రాజు




మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి రాజు

నాతవరం : ఈ నెల 8న జరుగు దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు కోరారు. బుధవారం నాతవరం, చమ్మచింత గ్రామాల్లో భవన నిర్మాణ కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ రెండో సారి అదికారం చేపట్టన బిజెపి ప్రభుత్వం, 1996లో వచ్చినా భవన నిర్మాణ కార్మిక 1996 సంక్షేమం చట్టాన్ని రద్దు చేయడం జరిగిందన్నారు. దేశవ్యాప్తంగా ఐదు కోట్ల భవన నిర్మాణ కార్మికులకు ఉపయోగపడే ఈ చట్టాన్ని రద్దు చేయడం అన్యాయమన్నారు. కేరళ, కర్ణాటక వల్లే 45 ఏళ్లు నిండిన ప్రతి కార్మికుడికి మూడు వేల పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. పెండింగులో ఉన్నా క్లైమ్‌లను వెంటనే చెల్లించాలన్నారు. జనవరి 8న జరుగు దేశ వ్యాప్తి సమ్మెను జయప్రదం చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో నాతవరం భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షులు వరహల బాబు, కోటి, సత్తిబాబు, శ్రీను, చమ్మచింత భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు అప్పన రమణ, నారాయణరావు, సత్తిబాబు, కృష్ణరాజు, బాబు తదితరులు పాల్గొన్నారు.

## యువత సరైన మార్గంలో పయనించాలి

### ప్రజాసంఘాల ఆట పాట కార్యక్రమంలో సిఐ శ్రీనివాసరావు



పెద్దాపురం : యువత సమాజానికి ఉపయ్గెగపడేవిధంగా తయారు కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని పెద్దాపురం సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ శ్రీనివాసరావు అన్నారు. స్థానిక వరహాలయ్యపేటలో నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ప్రజానాట్యమండలి, ఐద్వా, డివైఎఫ్ఐ, ఎస్ఎఫ్ఐ, సిఐటియు సంయుక్తంగా ఆట పాట కార్యక్రమాన్ని నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా సిఐ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ దేశంలో యువత చాలా ఎక్కువ శాతం ఉన్నారని. వారు సరైన మార్గంలో పయనించాలని కోరారు. యువత అభివ ృద్ధి చెందితేనే దేశం అభివ ృద్ధి చెందుతుందని కొత్త సంవత్సరంలో ప్రతి ఒక్కరు ఏదో ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రజాసంఘాలు ఈ విధంగా కార్యక్రమాలు నిర్వహించడం చాలా మంచి విషయం అన్నారు. ప్రజలందర్ని ఒక చోటకు చేర్చే ప్రయత్నం చాలా మంచి విషయమని తెలిపారు. అనంతరం కోలాటం గురువు, ప్రజానాట్యమండలి మండల కమిటీ సభ్యులు కుంచే అచ్చారావుకు సన్మానం చేసారు. ప్రజానాట్యమండలి, స్థానిక కళాకారుల డప్పులు, కోలాటం, డాన్స్ లు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి కార్యదర్శి డి.క ృష్ణ, వీర్రాజు, సత్యనారాయణ, రాంబాబు, ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు వై.అనంత, కూనిరెడ్డి అరుణ, ఎస్.ఎఫ్.ఐ నాయకులు సతీష్, రవీంద్ర, రాజా, డివైటఎఫ్ఐ కన్వీనర్ యాసలపు రమేష్ పాల్గోన్నారు. సభ అనంతరం కేక్ ను స్థానిక పెద్దలు రొంగల తాతారావు, విష్ణు లు కట్ చేసారు. ప్రజానాట్య మండలి కళాకారులు హారిక, శ్రావికా, అమృత,.నమ్రత, అఖిల, పూజితా, హేమ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు అభివృద్ధికార్యక్రమాలుకు శంకుస్ధాపనలు

పరవాడ : పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ పరవాడ మండలములో పలుఅభివృద్ధికార్యక్రమాలుకు శంకుస్ధాపినలు చేస్తారనీ వైసాపి సిఇసి సభ్యులు పైలశ్రీనువాసురావు తెలిపారు.

ఉదయం 9గం లకు పెదముసిడివాడ,9.30 గంలకు కన్నూరు, మడకపాలెం, 10 గం లకు పరవాడ గ్రామాల్లో గ్రామ సచివాలయ నూతన భవనాలకు శంకుస్థాపనలు మరియు సిమెంటు కాలువల శంకుస్థాపన చేపడతారనీ అన్నారు.

అనంతరం దళాయిపాలెం లోగల ఎం.ఎల్.ఏ క్యాంప్ కార్యాలయంలో పరవాడ మండలంలోని అన్ని గ్రామ పంచాయితీ నాయకులతోను, కార్యకర్తల తోను పంచాయితీలు వారీగా విడి విడి గా సమీక్ష చేస్తారనీ తెలిపారు.

మధ్యాహ్నం లంచ్ కూడా దళాయిపాలెం లోగల ఎం.ఎల్.ఏ నూతన భవనం లో ఏర్పాటు చేసారనీ అన్నారు. మండలము లోని అన్ని గ్రామపంచాయతీ లలో గల నాయకులు,కార్యకర్తలు, ఎం.పి.టి.సి, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేయడానికి సిద్ధపడు తున్న అభ్యర్థులు అందరూ ఈకార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పైల శ్రీనువాస్ కోరారు.

## క్రైస్తవ కులాల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం

భీమునిపట్నం : సి.ఎమ్ ప్రకటించిన మూడురాజధానుల పట్ల క్రైస్తవ కులాల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ దిశగా వెళ్తున్న జగన్మోహనరెడ్డి కి తమ మద్దతు ఉంటుందని ఆ సంఘ అధ్యక్షుడు కురిడీ సురేష్ బాబు తెలిపారు.

స్థానిక భీమిలి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివృద్ధి కో పాటుపడుతున్నానని చెప్పుకున్న చంద్రబాబు అధికారం కోల్పోగానే అమరావతి రైతులను రెచ్చగొట్టి, పచ్చ చొక్కాల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారనివిమర్శించారు.ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి చంద్రబాబు రాష్ట్రాభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే పంచకర్లకు శుభాకాంక్షలు



అచ్యుతాపురం : మాజీ ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబును ఆయన స్వగృహంలో...

పూడి మడక టీడీపీ నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పంచకర్లను కలిసిన వారిలో టిడిపి నాయకులు మేరుగు బాపునాయుడు, ఉమ్మిడి అప్పారావు, మేరుగు చినరాజులు, వాసుపల్లి అప్పారావు, పొన్నమల్ల కొండబాబు, ఉమ్మిడి జగన్, మేరుగు వెంకటరావు తదితరులు ఉన్నారు.

## అగ్ని ప్రమాదంలో గాయపడ్డ వృద్ధురాలు చికిత్స పొందుతూ కెజిహెచ్‌లో మృతి

చోడవరం : చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామానికి చెందిన వృద్ధురాలు యల్లపు నాగయ్యమ్మ(65) గత 15 రోజుల క్రితం మామిడి పాలెం గ్రామంలో తమ కుమార్తె ఇంటివద్ద అగ్ని ప్రమాదంలో గాయపడగా, కుటుంబ సభ్యులు విశాఖ కె.జి.హెచ్‌కు తరలించారు. తీవ్ర గాయాలతో ఉన్న ఆమె మంగళవారం సాయంత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విశాఖలో కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని గ్రామానికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు.

## మంత్రి ముత్తంశెట్టిని కలిసిన కిలపర్తి

దేవరాపల్లి : వై ఎస్ సి పి నాయకులు, మాజీ ఎంపిపి కిలపర్తి భాస్కరరావు జిల్లా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు (అవంతి )ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. విశాఖపట్నంలో బుధవారం మంత్రి ముత్తంశెట్టి ఆధ్వర్యంలో జరిగిన నూతన సంవత్సర వేడుకలో కిలపర్తి భాస్కరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాసరావు కిలపర్తి భాస్కర్ కు స్వీట్ తినిపించి ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు జరుపుకున్నారు.

## ట్రాఫిక్ జోన్ -2 పరిధి లో 180 డ్రంకన్ డ్రైవ్ కేసులు నమోదు ...



కంచరపాలెం : నూతన సంవత్సర వేడుకల్లో బాగంగా మంగళవారం అర్ధరాత్రి నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్ లో 180 కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ జోన్ -2 ఏసీపీ ఎంఆర్ .కె .రాజు పెర్కొన్నారు .ఈమేరకు జోన్ -2 పరిది లో 30 టీం లుగా ఏర్పడి వివిద ప్రాంతల్లో మద్యం సేవిస్తూ వాహనాలు నడుపుతున్న వారిని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు వెళ్లడించారు . ఈమేరకు తనిఖీల్లో పట్టుబడ్డ వాహనాలను సంబందిత పాలీస్ స్టేషన్లకు తరిలించారు .

## అంబరాన్నంటిన నూతన సంవత్సర వేడుకలు -ప్రజా ప్రతినిధుల ఇంట ప్రజానీకం సందడి



పెద్దాపురం : గత జ్ఞాపకాలు నెమరు వేసుకుంటూ గత ఏడాది టాటా చెబుతూ నూతన సంవత్సరాన్ని స్వాగతిస్తూ బుధవారం ఆంగ్ల సంవత్సర వేడుకలు పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల్లో నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. వేకువ జాము 12 గంటలకు అర్ధరాత్రి కేక్ కటింగ్లు, కుర్రకారు హుషారు ఉదయాన్నే స్నేహితులతో కరచాలనా చేస్తూ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ జనం సందడి చేశారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ కార్యాలయాలు, పలు క్రైస్తవ దేవాలయాలు జనంతో కిటకిటలాడాయి. పార్టీ రహితంగా నియోజకవర్గ క్యాడర్ ఆయా పార్టీల ప్రజా ప్రజా ప్రతినిధులను కలసి శుభాకాంక్షలు తెలియజేసారు. వైస్సార్ సీపీ ఆధ్వర్యంలో...

వైస్సార్ సీపీ పెద్దాపురం పట్టణ క్యాంపు కార్యాలయంలో పార్టీ కో-ఆర్డినేటర్ దవులూరి దొరబాబు, పార్టీ నాయకులు నూతన సంవత్సర వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. పోలీస్, రెవెన్యూ, మండల పరిషత్, మున్సిపల్, అగ్నిమాపక శాఖ తదితర శాఖల అధికారులతో పాటు నియోజవర్గంలోని సామర్లకోట, పెద్దాపురం అర్బన్, రూరల్ ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలంతా దొరబాబుకు శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలిరాగా భారీ కేకను కట్ చేసి దొరబాబు కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఆధ్వర్యంలో.....

జనసేన పార్టీ ఆధ్వర్యంలో పెద్దాపురం రామారావుపేటలో బుధవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. జనసేన నాయకులు తుమ్మల రామస్వామి (బాబు) భారీ కేకను కట్ చేసి వేడుకలు ప్రారంభించగా జనసేన యువత భాగా తరలివచ్చి బాబుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు భారీగా తరలివచ్చారు. పాట రహితంగా ప్రజా ప్రతినిధులు, జనసేన అభిమానులు పాల్గొన్నారు.

### ఘనంగా విశాఖ పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షులు రెయ్యి వెంకటరమణ జన్మదిన వేడుకలు



కంచరపాలెం, : వైసీపి విశాఖ పార్లమెంట్ ఎస్సీసెల్ అధ్యక్షులు రెయ్యి వెంకటరమణ పుట్టినరోజు సందర్భంగా విశాఖ ఉత్తర నియోజకవర్గ వైస్సార్సీపీ కార్యలయంలో వైసీపి ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త కె కె .రాజు కార్యాలయంలో కేక్ తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# కళా ఆసుపత్రిలో నూతన సంవత్సర వేడుకలు

## - సమన్వయంగా అంకితభావంతో పనిచేయండి
## - ఆసుపత్రి సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేసిన డా.పివిఆర్



విశాఖసిటీ : ప్రముఖ వైద్యాలయం కళా హాస్పిటల్ లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. హాస్పిటల్ అధినేత డాక్టర్ పైడి వెంకటరమణ మూర్తి, డాక్టర్ పైడి కళావతి దంపతులు ప్రత్యేకంగా తయారు చేసిన న్యూ ఇయర్ కేక్ ను కట్ చేసి హాస్పిటల్ సిబ్బందికి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం సిబ్బందిని ఉద్దేశించి డాక్టర్ పైడి వెంకట రమణ మూర్తి మాట్లాడుతు సిబ్బంది సమన్వయంగా అంకిత భావంతో పని చేసి మంచి సేవలను అందించాలని పిలుపు నిచ్చారు. ఆసుపత్రికి వచ్చే పేషెంట్లు వివిధ ఇబ్బందులతో ఇక్కడికి వస్తారని, వారిని చిరునవ్వుతో పలకరిస్తూ వారికి తమ వంతుగా సేవలు చేసిన నాడే నిజమైన సేవకుడిగా గుర్తింపు పొందుతామని తద్వారా ఆసుపత్రికి మంచి పేరుతో పాటు ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడినవారవుతారని ఆయన పేర్కొన్నారు.

ఈ కార్యక్రమం లో డాక్టర్ ప్రసాద రెడ్డి, డా.గిరీష్, డా.అర్చన, డా.కుసుమ, వెంకటకృష్ణ (నాని), ఓటీ ఇన్‌ఛార్జి నిషా, హాస్పిటల్ అన్ని విభాగల సిబ్బంది పాల్గొన్నారు.



# గీతం ఎంబిఎ, బిబిఎ కోర్సులలో ప్రవేశాలు

## 25న జాతీయ స్థాయి ఆన్‌లైన్ పరీక్ష

సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా నిర్వహిస్తున్న ఎంబిఎ, బిబిఎ, బికామ్, ఇంటిగ్రేటెడ్ ఎంబిఎ కోర్సులలో 2020 విద్యాసంవత్సరం ప్రవేశాలకు జనవరి 25వ తేదీన ఆన్‌లైన్ ప్రవేశ పరీక్ష జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్నట్లు ఇనిస్టిట్యూట్ డైరక్టర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు తెలిపారు. గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ద్వారా ఎంబిఎలో మార్కెటింగ్, ఫైనాన్స్,సిస్టమ్స్, ఆపరేషన్స్ మరియు బిజినెస్ ఎనలిటిక్స్ స్పెషలైజేషన్స్ తో పాటు ఎంబిఎ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్, ఎంబిఎ ఫిన్‌టెక్, ఎంబిఎ ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ ఇంటర్నేషనల్ బ్యాంకింగ్ అండ్ ఫైనాన్స్, ఎంబిఎ గ్లోబల్ లాజిస్టిక్స్ అండ్ సప్లై చైన్ మేనేజ్‌మెంట్ కోర్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు.ఈ ఏడాది నుంచి కొత్తగా ఎంబిఎ హస్పటల్ మేనేజ్‌మెంట్, ఎగ్సిక్యూటివ్ ఎంబిఎ కోర్సులను ప్రారంభిస్తున్నామని డైరక్టర్ తెలిపారు. ఎగ్సిక్యూటివ్ ఎంబిఎ కోర్సును వివిధ పరిశ్రమలలో పనిచేస్తున్నవారికి ఈ కోర్సు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో బిబిఎ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, బిబిఎ ఫిన్‌టెక్, బిబిఎ లాగిస్టిక్స్, బిబిఎ ఫైనాన్స్‌యల్ మార్కెట్స్, బిబిఎ బిజినెస్ అనలటిక్స్, బిబిఎ ఎంట్రప్రెన్యూర్ కోర్సులను, అంతర్జాతీయ అకౌంటింగ్ సంస్థలు సీమా, ఎసిసిఎలతో కలసి బ్యాచులర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ కోర్సును, బికాం (ఆనర్స్) కోర్సును నిర్వహిస్తున్నామని డైరక్టర్ తెలిపారు. వివిధ రాష్ట్రాల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకుంటూ ఉండటంతో పోస్ట్ గ్రాడ్యుయేట్, అండర్ గ్రాడ్యుయేట్ ప్రవేశాలకు వేరు, వేరుగా ఆన్‌లైన్ ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. యుజి, పిజి కోర్సులకు జనవరి 25వ తేదీన ఆన్‌లైన్‌లో ప్రవేశపరీక్ష ఉంటుందని దీనికి ఈ నెల 18వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు.గీతం మేనేజ్‌మెంట్ కోర్సులలో ప్రవేశానికి సంభందించి అర్హతలు, ఫీజల వివరాలు, ఆన్‌లైన్ ధరకాస్తులకు వెబ్ సైట్ ను పరిశీలించవలసిందిగా సూచించారు.

# నూతన సంవత్సరం సందర్భంగా పేదలకు దుప్పట్లు పంపిణీ



భీమునిపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా భీమిలి నియోజకవర్గ వైసిపి కార్యాలయం వద్ద సందడి నెలకొంది మూడు మండలాల నుండి పెద్ద ఎత్తున వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు మరియు నాయకులు మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కూడా వెలుగు నింపాలని అదేవిధంగా ప్రతి ఒక్కరు కూడా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన లో సుభిక్షంగా ఉండాలని కోరు కుంటున్నట్లు తెలిపారు. అనంతరం పేదలకు దుప్పట్లు మంత్రి అవంతీ పంపిణీచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పెదబాబు, మాజీ ఎంపిపి గాడు వెంకటప్పడు, వి.కొండబాబు, బంకసత్యం, యలమంచిలి సూర్య నారాయణ, జీరు వెంకటరెడ్డి, ఎస్ కరుణాకర్ రెడ్డి, మైలపల్లి.షణ్ముఖ రావు,వాసుపల్లి కొండబాబు, ఎ.నరసింగరావు, మైనార్టీ సెల్ నాయకులు అదేవిధంగా వివిధ వార్డుల అధ్యక్షులు అధికారులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలు డ్వాక్రా సంఘాలు గ్రామాభివృద్ధి సంఘాలు మరియు వాలంటీర్లు డ్వాక్రా మహిళలు తదితరులు హాజరయ్యారు.

## విశాఖ ఉత్తర నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

# నూతన సంవత్సర వేడుకలు



సీతమ్మధార : నూతన సంవత్సరం పురస్కరించుకుని బుధవారం సీతమ్మధార బాలయ్య శాస్త్రి లే అవుట్ లో గల విశాఖ ఉత్తర నియోజకవర్గ కార్యాలయంలో నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు అభిమానులు నడుమ నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె కె రాజు పాల్గొని కేక్ కట్ చేసి అందరికీ పంచారు. అనంతరం అందరూ కె.కె.రాజుకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం... ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్స్, వార్డు అధ్య క్షులు, వైకాపా నాయకులు కె.కె.రాజు అభిమానులు పాల్గొన్నారు.

# విమ్స్ నందు నూతన సంవత్సర వేడుకలు



విశాఖపట్నం : విమ్స్ నందు నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డా. కడలి సత్యవర ప్రసాద్ సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిం చారు. గత సంవత్సర కాలంలో విమ్స్ అభివృద్ధికి పాటుపడిన వారి అందరికి అభినందనలు తెలియచేసారు. ఈ సంవత్సరంలో కూడా నూతన ఉత్సాహంతో వైద్యసేవలు అందించాలని సుంచించారు. విశాఖపట్నము నకు రాజధాని తరలించు నిర్ణయము తీసుకునందున, భవిషత్తులో ఆరోగ్య పరముగా విమ్స్ ఖ్యాత సంతరించుకొనునని, ఆనతి కాలం లోనే ప్రముఖ వైద్య సంస్థగా అభివృద్ధి చెందునని వివరించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా ఆర్ భవాని రావు , ఆర్ ఎం ఓ డా. చక్రవర్తి, డా . శోభ దేవి, డా. సత్య ప్రసాద్, డాక్టర్లు , నర్సింగ్ సూపరిం టెండెంట్ డి.లక్ష్మి, ఆఫీస్ సూపరింటెండెంట్ మూర్తి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

# పరవాడలో ఘనంగా హ్యాపీ న్యూయర్ వేడుకులు



పరవాడ : పరవాడలో నూతనసంవత్సర వేడుకులు ఘనంగా జరిగాయి. పిల్లలు,పెద్దలు ఉత్సహన్ృత్యాలుతో 2020కి ఘనస్వాగతము పలికారు.తెలుగుదేశము పార్టి మాజీ మంత్రివర్యులు బండారు సత్యనారాయణ మూర్తికి జిల్లాప్రాదేశిక సభ్యులు పైల జగన్నాదరావు, మాజీ ఎంపిపిలు మాసవరపు అప్పలనాయుడు, మాదంశెట్టి నీలబాబు,' అనకాపల్లిమార్కెట్ కమిటి వైస్ చైర్మన్ కన్నూరు వెంకటరమణ, తాజామాజీ సర్పంచ్ లు గొర్లి కనకారావు, బొండా తాతారావు,బొద్దపునూకరత్నం, పైల రామారావు, మడక రాజులనాయుడు, 56వవార్డు టిడిపి ఇంచార్జి రౌతుశ్రీనువాస్, 55వవార్డు ఇంచార్జి పాల అచ్చిలనాయుడు, ఇ.బోనంగి మాజీ వైస్ సర్పంచ్ బుగిడిగోవింధ,జిల్లా తెలుగు యువత అర్గనైజింగ్ కార్యదర్శి వియ్యపుచిన్నా, మండల పార్టి అద్యక్షులు బొండా సన్నిదేముడు, మండలటిడిపి ప్రదాన కార్యదర్శి పైల రామచంద్రరావు, రొంగలి గోపాలకృష్ణ, అభి,మేడిశెట్టి బాలాజీ నాయుడు, వర్రిపరిదేశి నాయుడు తథితర్లు బండారుని కలిసి నూతన సంవత్సరశుభాకాంక్షలు తెలిపారు.

# కొనసాగుతున్న ఇగ్నో అడ్మిషన్లు

## - చివరి తేదీ జనవరి 20, 2020 - ఆన్‌లైన్ విధానం ద్వారానే అడ్మిషన్లు
## - ఎస్‌సి/ఎస్‌టిలకు అడ్మిషన్ ఫీజు మినహాయింపు

విశాఖపట్నం : ఇందిరా గాంధీ జాతీయ సార్వత్రిక విశ్వ విద్యాలయం (ఇగ్నో) జనవరి 2020కి గాను అందించే అన్ని సర్టిఫికేట్, డిప్లొమా, డిగ్రీ, పి.జి. కోర్సులలో ప్రవేశాలకి దరఖాస్తుల స్వీకరణ కొనసాగుతోంది. సర్టిఫికేట్, డిప్లొమా, పి.జి.డిప్లొమా, డిగ్రీ మరియు పి.జి. కోర్సులలో ప్రవేశాలకు చివరితేదీ 20.01.2020. విశాఖపట్నం ప్రాంతీయ కేంద్రం పరిధిలో అనగా ఆంధ్రప్రదేశ్ లోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లా మరియు యానాం లలో నివసించే అభ్యర్ధులు ఆన్లైన్ విధానంలో కింద ఇవ్వబడిన లింక్ క్లిక్ చేసి దరఖాస్తు చేసుకోవాల్సి వుంటుంది.

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఎస్‌ఇఆర్/16-17/342(ఎ)**

1. ఎన్‌డి(వి) వద్ద ఎన్‌ఆర్‌డబ్ల్యూ విభాగం కొరకు మాస్టర్ కాలిబ్రేటర్ల సేవలు మరియు నియామకం కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంటు పద్ధతి ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 19,600/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. **ప్రి-బిడ్డు సమావేశం:** ఎమ్‌డిఎస్ విభాగము వద్ద 06 జనవరి 20/1030 గం.లకు **ఎన్‌ఆర్‌డబ్ల్యూ విభాగం వద్ద** టెండర్లు వేయదలచు సంస్థలు ప్రి-బిడ్డు సమావేశానికి హాజరు కాగలరు. సమావేశమునకు హాజరు కానిచో సంస్థలు టెండరులో పాల్గొనేందుకు అనర్హులు.
4. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **18 జనవరి 20 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0224/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

**రక్షణ మంత్రిత్వ శాఖ**
**నావల్ డాక్‌యార్డు, విశాఖపట్నం**
**(టెలిఫోన్: 0891 2816350, 6366 ఫ్యాక్స్: 0891 2816688)**
**ఇ-టెండరు ప్రకటన**

కోటింగ్ నెం. **ఆర్‌పివైపి/ఆర్‌టిసి/19-20/126**

1. ఎన్‌డి(వి) వద్ద వేకార్స్ విభాగముకు ఇఎంఐ పరీక్షా గ్రహీత వాటికి సరఫరా, ఇన్‌స్టాలేషన్ టెస్టింగ్ మరియు కమీషనింగ్ కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ పద్ధతి ద్వారా డిజిటల్ సీల్డ్ టెండర్లను ఆహ్వానిస్తున్నారు.
2. ఇ-టెండరు డాక్యుమెంట్లు వెబ్‌సైటు: WWW.DEFPROC.GOV.IN నుంచి డౌన్‌లోడ్ చేసుకోగలరు. ధరావత్తు జమ క్రింద **రూ. 1,64,600/-**లకై ఏదేని జాతీయ బ్యాంకు నుంచి తీసిన డిమాండ్ డ్రాఫ్టును ఆఫ్‌లైను డాక్యుమెంటుతో జతచేసి పంపవలెను.
3. ఆఫ్‌లైను సీలు చేసిన టెండర్లు **"ఎమ్‌వైపి"** అన్ని మార్కు చేసి నేవల్ డాకుయార్డు విశాఖపట్నం యొక్క విజయ్‌నగర్ గేటు వద్ద గల బాక్సులో వేయుటగాని లేదా ఈ కార్యాలయానికి **18 జనవరి 20 (1830 గం.లు)** లోపు చేరేలా రిజిష్టరు పోస్టు ద్వారా పంపగలరు.

**davp 10702/11/0225/1920** **డిజిఎమ్ (ఆర్‌పి)**

# విజయభాను సంపాదకీయం

## హింసా విధ్వంసాలు సాగించే విధంగా

సైన్యాధిపతి పదవిలో ఉండి కూడా జనరల్ బిపిన్ రావత్ పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా సాగుతున్న ఆందోళనలపై మాట్లాడటం దిగ్భ్రాంతిని కలిగిస్తున్నది. రావత్ వ్యాఖ్యలు సమంజసమైనవా? కాదా? అనేది కూడా ఇక్కడ చర్చించాల్సింది. దేశ రాజకీయాలపై, ఆంతరంగిక విషయాలపై సైన్యాధికారులు మాట్లాడటం మన దేశంలో పాతుకుపోయిన ప్రజాస్వామ్య సంస్కృతికి విరుద్ధం. అందుకే ఈ వ్యాఖ్యలు రాజకీయ వర్గాలతో పాటు ప్రజాస్వామ్య ప్రియులంతా ఉలిక్కిపడేలా చేశాయి. నాయకత్వం అంటే నడిపించడానికి సంబంధించినది. మీరు ముందుకు నడిస్తే ప్రతి ఒక్కరూ అనుసరిస్తారు. గుంపులో కూడా నాయకులు కనిపిస్తారు. కానీ నాయకులంటే ప్రజలను మంచి మార్గంలో నడిపించేవారు. ప్రజలను అనుచితమైన దారిలో నడిపేవారు నాయకులు కారు అంటూ నగరాల్లో వీరు జన సమూహాల్ని హింసా విధ్వంసాలు సాగించేవిధంగా నడిపిస్తున్నారని ఆయన తప్పుబట్టారు. ఇటువంటి విధానం నాయకత్వం అనిపించుకోదని ఆయన అన్నారు. ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో మాట్లాడుతూ రావత్ ఈ వ్యాఖ్యలు చేశారు. కేంద్ర ప్రభు త్వం ప్రవేశపెట్టిన పౌరసత్వ సవరణ చట్టానికి వ్యతిరేకంగా కొద్దిరోజులుగా దేశవ్యాప్తంగా నిరసనలు చెలరేగుతున్నాయనేది తెలిసిందే. ప్రధాని మోదీ కూడా ఈ నిరసనల పట్ల తీవ్రంగా స్పందించిన సందర్భమిది. దేశీయ వ్యవహారాల్లో తటస్థంగా ఉండవలసిన సైన్యాధిపతి ప్రతిపక్షాలకు వ్యతిరేకంగా వ్యాఖ్యానించడం విమర్శలకు తావిస్తున్నది. జనరల్ రావత్ వ్యాఖ్యలపై ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ నుంచి తక్షణ స్పందన కనిపించింది. తమ అనుచరులను ఊచకోతకు, మత హింసకు అనుమతించేవారు (నాయకులు) కారా? మీరు ఏకీభవిస్తారా జనరల్ సాహెబ్ అని కాంగ్రెస్ పార్టీ ప్రముఖుడు దిగ్విజయ్‌సింగ్ ఒక ట్వీట్‌లో ప్రశ్నించారు. నేను ఆయనతో ఏకీభవిస్తున్నా. అవును, ప్రజలను నాయకులు మంచి మార్గం లో నడిపించాలె. ఆయన ఈ మాటలు అనే ముందు ప్రధానిని దృష్టిలో పెట్టుకొని ఉంటారు అని స్వరాజ్ ఇండియా నేత యోగేంద్ర యాదవ్ వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. పౌరసత్వ సవరణ చట్టంపట్ల నిరసనలకు వ్యతిరేంగా సైన్యాధిపతి బిపిన్ రావత్ రాజ్యాంగ ప్రజాస్వామ్యానికి విరుద్ధం. ఇవాళ సైన్యాధిపతిని రాజకీయ అంశాలపై మాట్లాడనిస్తే, రేపు సైన్యం అధికారం చేపట్టే ప్రయత్నానికి అనుమతి ఇచ్చినట్ట వుతుంది అని కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి బ్రిజేష్ కాలప్ప తీవ్రంగా స్పందించారు. ఇటీవలి కాలంలోనే మరో సైనికాధికారి కూడా రాజకీయ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. తూర్పు విభాగ సైనిక కమాండర్ లెఫ్టినెంట్ జనరల్ అనిల్ చౌహాన్ కూడా ఈ నెల 14వ తేదీన కోల్‌కతాలో పౌరసత్వ సవరణ చట్టానికి అనుకూలంగా మాట్లాడారు. ఒకట్రెండు ఈశాన్య రాష్ట్రాలు అభ్యంతరం చెప్పినప్పటికీ, ప్రస్తుత కేంద్ర ప్రభు త్వం ఎంతోకాలం పక్కనపెట్టిన అంశాలపై దృఢమైన నిర్ణయాలు తీసుకుంటున్నది అని ఆయన అన్నారు. ఈ వ్యాఖ్యలు యథాలాపంగా వెలువడ్డవి కావు. సైన్యం క్రమంగా రాజకీయమయం కావడాన్ని ఈ వ్యాఖ్యలు సూచిస్తున్నాయనే అనుమానం కలుగుతున్నది. బాధ్యతాయుత పదవి లో ఉన్న లెఫ్టినెంట్ జనరల్ అనిల్ చౌహాన్ వ్యాఖ్యలే అభ్యంతరకరంగా ఉన్నాయంటే, ఇక సైన్యాధిపతి స్థానంలో ఉన్న రావత్ ఇదే కోవలో మాట్లాడటం మరింత ఆక్షేపణీయం. జనరల్ రావత్ ఈ నెల 31న పదవీ విరమణ పొందవలసి ఉన్నది. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ఏర్పాటుచేసిన చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) అనే అత్యంత కీలక పదవికి జనరల్ రావత్‌ను ఎంపిక చేసే అవకాశం ఉందనే వార్త ఒకటి ఇప్పటికే వ్యాపించింది. ఉత్తరాది సైనిక విభాగ కమాండర్ రణబీర్ సింగ్ కూడా ఈ పదవి కోసం ప్రయత్నిస్తున్నట్టు తెలిసింది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయం ఇంకా వెలువడ లేదు. ఈ దశలో రావత్ వివాదాస్పద వ్యాఖ్యలు చేయకుండా జాగ్రత్తగా ఉండాల్సింది. రాజకీయాల్లో సైన్యం తటస్థంగా ఉంటుందంటూ, మన ప్రజాస్వామ్యవ్యవస్థకు మన దేశ సైన్యం గొప్ప వరం వంటిదని లెఫ్టినెంట్ జనరల్ డీఎస్ హుడా ఇటీవలే ఒక సందర్భంలో గొప్పగా చెప్పుకున్నారు. గతేడాది పాకిస్థాన్ సైన్యాధిపతి జనరల్ ఖమర్ జావేద్ బజ్వా ఒక సమావేశంలో మాట్లాడుతూ భారత సైన్యాన్ని ప్రశంసించారు. ప్రభుత్వాన్ని నడుపడం సైన్యం పనికాదని అం టూ, సైన్యం రాజ్యాంగం నిర్వచించిన పాత్రకే పరిమితం కావాలని ఆయన హితవు చెప్పారు. భారత ప్రజాస్వామ్యం, సైన్యం పాత్ర గురించి తెలుసుకోవడానికి ఈ విషయమై చర్చించిన ఒక పుస్తకాన్ని చదువవలసిందిగా ఆయన పాక్ సైనికాధికారులకు సూచించారు. అనేక ఆసియా ఆఫ్రికా దేశాలలో సైనిక తిరుగుబాట్లు వచ్చినప్పటికీ, మన దేశంలో ప్రజాస్వామ్యం నిలదొక్కుకోవడాన్ని ప్రపంచమంతా ప్రశంసిస్తున్నది. లెఫ్టినెంట్ జనరల్ చౌహాన్ లేదా సైన్యాధిపతి రావత్‌లసహా మన సైన్యంలోని అధికారుల నిజాయితీని ఎవరూ శంకించడంలేదు. మనదేశ సైన్యం ప్రజా ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరిస్తుందనేది కలలో కూడా ఊహించలేం.

## నర్సీపట్నంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



ఎమ్మెల్యేకు పుస్తకాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం

నర్సీపట్నం : నర్సీపట్నంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు బుధవారం జరిగాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేడుకలు జరిగాయి. ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్ గణేష్‌కు పలువురు అధికారులు, పోలీసులు, నియోజకవర్గ వైసిపి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, సచివాలయ ఉద్యోగులు వచ్చి పుస్తకాలు అందజేసి ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. మున్సిపల్ కార్యాలయంలో న్యూఇయర్ వేడుకలు జరిగాయి. మున్సిపల్ ఉద్యోగులు, వాలంటీర్లు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అదేవిధంగా పట్టణంలో వేడుకలు అంబరాన్ని అంటాయి. పాఠశాలలు, కళాశాలల్లో వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు.

అన్ని వర్గాల ప్రజలు నూతన సంవత్సర వేడుకలను జరుపుకున్నారు.

## ఎమ్మెల్యే, ఎంపీలకు నూతన సంవత్సన శుభాకాంక్షలు తెలిపిన పరవాడ వైసీపీ శ్రేణులు



పరవాడ : పెందుర్తి నియోజక వర్గ శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రాజ్ కు, అనకాపల్లి పార్లమెంటరీ సభ్యురాలు బి.సత్యవతిమ్మకు బుధవారము వైసిపి సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ పైలశ్రీనువానురావు,వైసిపి జిల్లాప్రదాన కార్యదర్శి చుక్క రామునాయుడు, మండల పార్టిఅధ్యక్షులు సిరపురపు అప్పలనాయుడు,ఎఫ్ సిఐ మెంబర్ పైలసన్యాశిరాజు, వైసిపి యూత్ అధ్యక్షులు పెదిశెట్టిశేఖర్, అగ్రిగోల్డ్ బాదితలబాసట కమిటి కన్వీనర్ పైలహరేష్, బండారు రామారావు, పెందుర్తినియోజకవర్గబూత్ కన్వీనర్ వెన్నలసన్యాశిరావు, బొద్దపుచిన్నారావు, వాడచీపురుపల్లి వైసిపి కన్వీనర్ లు బురదరాజు,బూసఅప్పలరాజు, చుక్కరవికుమార్ ,గొర్లిగోపి,మాజీపిఎసియస్ డైరక్టర్ కె.శ్రీనువాస్ , చల్లాకనకారావు , బొండాశ్రీనువాస్, యమ్. కిరణ్ చంద్, పల్లాఅప్పారావు,ఒమ్మిఅర్జున్, నరేష్, సత్యనారాయణ తధితర్లు కలిసి నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉల్లాసంగా, ఉత్సాహంగా డాన్స్ మరియు ముగ్గులు పోటీలు



కొయ్యూరు : మండల కేంద్రంలో నూతన సంవత్సరం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ముగ్గులు పోటీలు, మరియు, డాన్స్ పోటీలను బడుగు రమేష్ నిర్వహించారు. గత 26 సంవత్సరంలో క్రితం నుంచి కీర్తిశేషులు బడుగు రామ రాజ్యం ఆధ్వర్యంలో, ప్రతి ఏటా జనవరి ఒకటో తారీఖున ముగ్గుల పోటీలు, డాన్స్ పోటీలను నిర్వహించేవారు. ఆయన మరణానంతరం ఈ పోటీలను ప్రతి ఏటా ఘనంగా సోదరుడు బడుగు రమేష్ నిర్వహిస్తున్నారు. విద్యార్థులకుతో చదువుతోపాటు, ఆట పాటలు విద్యార్థులకు మానసిక ఉల్లాసం కలిగిస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ముగ్గుల పోటీలలో మొదటి బహుమతి నీ కొయ్యూరు ఎస్ఐ రెడ్డి అసిరితత చేతుల మీదుగా, వి.శైలు పదవ తరగతి ,గిరిజన సంక్షేమ బాలికల వసతి గృహం రాజేంద్రపాలెం, అలాగే రెండవ బహుమతి నీ జల్లి బాబులు చేతుల మీదుగా టీ . చిన్ని తొమ్మిదవ తరగతి కేజీబీవీ అందజేశారు., మూడో బహుమతి గాడి సత్తిబాబు చేతుల మీదుగా వి.బుజ్జమ్మ కు అందజేశారు. రాజేంద్ర పురం గర్ల్స్ స్కూల్. అలాగే డాన్స్ పోటీలలో ప్రథమ బహుమతి సోలో మొదటి బహుమతి కాకర దుర్గాప్రసాద్ రాజేంద్రపాలెం నర్సి పాపారావు అందజేశారు. సోలో రెండో బహుమతి సిద్దు అంకంపాలెం గ్రామం. అప్పన్న వెంకటరమణ, సార బోయిన సత్య రావు బహుమతిని అందజేస్తారు మీదుగా అందజేశారు. గ్రూప్ లో లో మొదటి బహుమతి హరిత గ్రూప్, రెండో బహుమతి మైత్రి గ్రూప్ దక్కించుకున్నాయి. డాన్స్ మరియు ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి కన్సోలేషన్ బహుమతులను అందజేశారు. ప్రతి సంవత్సరం నూతన సంవత్సర సందర్భంగా మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం చాలా సంతోషకరంగా ఉందని బడుగు రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జల్లి బాబులు, అప్పన్న వెంకటరమణ, గాడి సత్తిబాబు, కాకర గంగరాజు, బల్ల ప్రసాదు, మేడి బోయిన చిన్న, గికిరి చిన్నారావ్ నర్సి పాపారావు, సత్యారావు పాల్గొన్నారు

## శబరిమలలో హెచ్‌డి చూశారా విశాఖ టైటిల్ ఆవిష్కరణ



విశాఖపట్నం : నగరానికి చెందిన ప్రముఖ పర్యాటక స్వచ్ఛంద సంస్థ డిజిటల్ వీడియోస్ మరియు విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి సమర్పణలో 2005 లో విడుదలైన చూశారా విశాఖ సిడి మరియు డివిడి చిత్రాన్ని... హై డెఫినేషన్ ఫార్మెట్లో విడుదలకు రంగం సిద్ధం చేశామని... దీనికి సంబంధించిన టైటిల్ హెచ్ డి చూశారా విశాఖ ఆవిష్కరణ కార్యక్రమం.. నూతన సంవత్సరం సందర్భంగా కేరళ రాష్ట్రంలోని శ్రీ శ్రీ శ్రీ స్వామి అయ్యప్ప సన్నిధానం , శబరిమల పుణ్యక్షేత్రంలో దేవాలయ ప్రధాన మేల్ తంత్రి బ్రహ్మశ్రీ.-బా.ఖ. సుధీర్ నంబుద్రి చేతుల మీదుగా స్వామి అయ్యప్పస్వామి సన్నిధానం లో ఆవిష్కరణ అంగరంగ వైభవంగా జరిగింది. వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం వినూత్నమైన పర్యాటక ప్రయోగమని విశాఖపట్నం నేను దర్శిస్తానని... చిత్ర దర్శకుడు మణి భూషణ్ కి శుభ అస్సిసులు అందజేశారు... ఈ సందర్భంగా సంస్థ అధినేత మరియు చిత్ర దర్శకుడు శ్రీ ఆర్ మణి భూషణ్ కుమార్... మాట్లాడుతూ... విశాఖ అందాలు ప్రపంచ పర్యాటకులకు చూపిస్తూ పర్యాటక అభివృద్ధికి ఎనలేని కృషి చేస్తున్న మా సంస్థ ప్రతిష్ఠాత్మక చిత్రం చూశారా విశాఖ ను హెచ్డీ ఫార్మెట్లో త్వరలో అత్యంత క్వాలిటీతో మెమరీ కార్డులో పర్యాటకులు అందిస్తామని ఈ చిత్రం ద్వారా విశాఖపట్నం జిల్లా లోని 56 ప్రముఖ పర్యాటక ప్రదేశాలు అరకు, బుర్ర గుహలు, భీమునిపట్నం,పార్కులు, రమణీయమైన బీచ్ లు, పురాతన దేవాలయాలను ప్రపంచవ్యాప్తంగా పరిచయం చేయడమే మా లక్ష్యం అని.... విశాఖ పర్యాటక అభివృద్ధి లో చూశారా విశాఖ చిత్రం చారిత్రాత్మక విజయంతో చెరగని ముద్ర వేసిందని తెలిపారు... రేపటి రాబోయే తరాలకు గొప్ప పర్యాటక కానుక... డిజిటల్ టెక్నాలజీ లో ఈ చిత్రాన్ని మరింత ఆకర్షణీయంగా తయారు చేస్తున్నామని... ప్రపంచ పర్యాటకులు విశాఖ వచ్చి సాగర తరంగాలతో ఆనంద తాండవం చేయాలి అన్న సంకల్పంతో... ఈ కార్యక్రమం కేరళ రాష్ట్రంలో ఏర్పాటు చేశామని... విశాఖ ను ప్రేమించే వ్యక్తి గా... ఇది చాలా గర్వకారణమని... స్వామి అయ్యప్ప ఆశీస్సులతో... ఈ చిత్రం మరింత ఘన విజయం సాధిస్తుందని... పర్యాటక 24 గంటల సమాచారానికై 9848418582.... కాల్ చేసి పొందవచ్చని... ఈ సందర్భంగా సంస్థ సభ్యులు సీఈవో శ్రీ సీతారామ స్వామి, చిత్ర నిర్మాత నటుడు గుణాదిత్య, ఎడిటర్ నీరజ, దేవాలయం అర్చకులు, అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

## పంచాంగం

మాసం : పుష్య ; తిథి : చవితి సా.5.54; ఉత్తరాషాడ మ.12.06; సా.వ.4.31ల 6.17.

గురువారం 02-01-2020

a **మేషం** : మంచి వ్యక్తులతో పరిచయాలు పెంచుకుంటారు. ఖర్చులు మీ రాబడికి తగినట్లుగానే ఉంటాయి. చేతివృత్తుల వారికి అంతంతమాత్రంగానే ఉంటుంది. కోర్టు వ్యవహారాలు, ఆస్తి తగాదాలు కొత్తమలుపు తిరుగుతాయి. స్పెక్యులేషన్ రంగాల వారికి సామాన్యం.

b **వృషభం** : ఉద్యోగ ప్రయత్నాలు అనుకూలిస్తాయి. ఉమ్మడి వ్యాపారులకు ధన నష్టం కలిగే అవకాశం ఉంది. స్థిరచరాస్తుల విషయంలో జాగ్రత్త అవసరం. దంపతుల మధ్య అవగాహనా లోపం. రాజకీయ నాయకులు వాగ్దానాలు చేసి సమస్యలు తెచ్చుకోకండి. లాటరీ వ్యాపారస్తులకు సంతృప్తి కానవస్తుంది.

c **మిథునం** : బంధువుల రాకపోకలు సంతోషాన్ని కలిగిస్తాయి. రావలసిన మొండిబాకీలు సైతం వసూలు కాగలవు. లిటిగేషన్ వ్యవహారాలలో జాగ్రత్త వహించండి. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు. అనుకోని బకాయిలు వసూలవుతాయి. వాహనం నడిపేటప్పుడు జాగ్రత్త అవసరం. ఆరోగ్యంపట్ల జాగ్రత్త వహించండి.

d **కర్కాటకం** : వృత్తి, ఉద్యోగాలందు ఉన్న వారికి ఆదాయం బాగుంటుంది. ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా ఉంటుంది. కోర్టు వ్యవహారాలు పరిష్కార దిశగా సాగుతాయి. మిత్రుల సహకారంతో కొన్ని సమస్యలు పరిష్కారమవుతాయి. బాకీలు వసూలవుతాయి. సంఘంలో మీకు మంచి పేరు, ఖ్యాతి లభిస్తుంది. కుటుంబానికి మనశ్శాంతి లభిస్తుంది.

e **సింహం** : ఆర్థిక విషయాలలో కొన్ని ఒడిదుడుకులు ఎదుర్కొన్నప్పటికీ ముఖ్యుల సహకారం వలన సమసిపోతాయి. కొత్తగా చేపట్టిన వ్యాపారాల్లో లాభాలు పొందుతారు. పాత సమస్యలు మీకు అనుకూలించగలవు. టెక్నికల్, కంప్యూటర్, ఎలక్ట్రానికల్ రంగాలలోని వారికి చికాకులు తప్పవు. నూతన పరిచయాలు ఏర్పడతాయి.

f **కన్య** : వృత్తి, వ్యాపార రంగాల వారికి అనుకూలంగా ఉంటుంది. స్పెక్యులేషన్ రంగాల వారికి లాభం చేకూరుతుంది. ఆరోగ్యంలో చిన్న చిన్న సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ నెమ్మదిగా సమసిపోతాయి. మీ కుమారుని మొండివైఖరి మీకు ఎంతో చికాకు కలిగిస్తుంది. వాహనం నడుపుతున్నప్పుడు జాగ్రత్త అవసరం.

## ఈ పుష్కరిణిలో స్నానం చేస్తే చాలు!

సంకీర్తన



కొలువైన పరమ పవిత్రమైన క్షేత్రాలలో 'గురువాయూర్' ఒకటి. దేవతల గురువైన బృహస్పతి .. వాయుదేవుడు కలిసి ఇక్కడ కృష్ణుడి మూర్తిని ప్రతిష్ఠించడం వలన ఈ క్షేత్రానికి ఈ పేరు వచ్చింది. ఇక్కడి 'రుద్ర తీర్థం' మహిమాన్వితమైనదిగా చెప్పబడు తోంది. ఈ తీర్థంలో స్నానం చేసినవారు వ్యాధుల నుంచి బయటపడతారనడానికి అనేక నిదర్శనాలు వున్నాయి.

తన తండ్రి 'పరీక్షిత్తు' మహారాజు 'తక్షకుడు' అనే పాము కాటు కారణంగా మరణించడంతో, ఆయన కుమారుడైన 'జనమేజయుడు' సర్పజాతి పట్ల ద్వేషంతో 'సర్పయాగం' చేశాడు. అలా అనేక సర్పాలను చంపిన పాప ఫలితంగా ఆయనకి 'కుష్ఠ వ్యాధి' సంక్రమించింది.

ఆ వ్యాధితో బాధపడుతోన్న ఆయనకి పరశురాముడు తారసపడతాడు.' 'గురువాయూర్'లోని 'రుద్ర తీర్థం'లో స్నానమాచరించమని చెబుతాడు. దాంతో ఆయన శ్రీకృష్ణుడిని ఆరాధిస్తూ అనునిత్యం ఆ తీర్థంలో స్నానమాచరిస్తూ వస్తాడు. ఫలితంగా కొంతకాలానికి అతని వ్యాధి పూర్తిగా తగ్గిపోతుంది. ఇలా ఈ తీర్థంలో స్నానమాచరించి వివిధ రకాల వ్యాధుల బారి నుంచి బయటపడినవాళ్లు ఎంతోమంది వున్నారని చరిత్ర చెబుతోంది.

### ఇక్కడి శిల్పకళ చూసి తీరవలసిందే!

ప్రాచీన క్షేత్రాలను దర్శించినప్పుడు అక్కడి శిల్పకళ అద్భుతమనిపిస్తుంది .. ఆశ్చర్యానందాలను కలిగిస్తుంది. అలా శిల్పకళతో సహా విలసిల్లే క్షేత్రాలలో ఒకటి చిత్తూరు జిల్లా 'సోంపాళ్యం'లో కనిపిస్తుంది. ఇక్కడ ఆవిర్భవించిన చెన్నకేశవస్వామికి విజయనగర రాజులు ఆలయాన్ని నిర్మించినట్టు చరిత్ర చెబుతోంది.

సువిశాలమైన ప్రదేశంలో ఈ ఆలయం నిర్మించబడింది. పొడవైన ప్రాకారాలు .. మంటపాలు .. స్తంభాలు ఆలయ వైభవానికి అద్దం పడుతుంటాయి. గర్భాలయంలో చెన్నకేశవస్వామి .. ప్రత్యేక మందిరంలో లక్ష్మీదేవి పూజలు అందుకుంటూ వుంటారు. ఈ ఆలయంలో గోడలు .. స్తంభాలు .. మంటపాలు అన్నీకూడా అలనాటి శిల్పకళా వైభవాన్ని ఆవిష్కరిస్తుంటాయి.

పురాణ దృశ్యాలతో పాటు ప్రత్యేక శిల్పాలు ఔరా! అనిపించకమానవు. అమరశిల్పి జక్కన్న .. ఆయన శిష్య బృందం ఈ శిల్పాలను మలిచారని చెబుతారు. అందమైన ఆ శిల్పాలను వాళ్లు మలిచింది రాయితోనా .. మైనంతోనా అనే ఆశ్చర్యం కలిగేంతగా ఆ శిల్పకళ ఉంటుంది. స్వామివారి మహిమలతో పాటు .. అలనాటి శిల్పుల అద్భుతమైన శిల్పకళా చాతుర్యం కారణంగా, ఈ క్షేత్రం మరింత విశిష్టతను సంతరించుకుని కనిపిస్తుంది.



రోజుకి రూ. 25/- మాత్రమే
Size 1x3
Minimum 7 days
విజయభాను క్లాసిఫైడ్స్
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్ : 2564353, 2569004

FINANCE
ఒన్లీ రిటైర్డ్ పెన్షనర్లకు మాత్రమే
రూ. 30వేల నుండి 3 లక్షల వరకు
విశాఖ నుండి విజయవాడ వరకు
మధ్యలో ఎక్కడైనా సరే స్పాట్ ఫైనాన్స్
(with A/c Pay) చేయబడును.
JK అసోసియేషన్ సర్వీసెస్
Govt. Reg. No. 136/2009 (నో బ్రోకర్స్)
93969 99669

## జోరుగా ఖరీఫ్ వరి కోతలు

కోటవురట్ల : చివరి దశ వరి కోతలు చురుగ్గా సాగుతున్నాయి. మండలంలో 1468 హెక్టార్లలో ఖరీఫ్ వరి సాగయింది. సకాలంలో వర్షాలు మెండుగా పడటం, ప్రకృతి సహకరించడం వల్ల పంట బాగా వచ్చింది. నాలుగేళ్లుగా నష్టాలను భర్తీ చేసుకునే అవకాశం కలగడంతో ఆనం దం వ్యక్తం చేస్తున్నారు. పలు గ్రామాల్లో వరి కోతలు, నూర్పిడి, ధాన్యం ఇంటికి తరలించడం పనులు జోరుగా సాగుతున్నాయి.

## అగ్ని ప్రమాదంలో గాయపడ్డ వృద్ధురాలు చికిత్స పొందుతూ కెజిహెచ్‌లో మృతి

చోడవరం : చోడవరం మండలం రాయపురాజుపేట గ్రామానికి చెందిన వృద్దురాలు యల్లపు నాగయ్యమ్మ(65) గత 15 రోజుల క్రితం మామిడి పాలెం గ్రామంలో తమ కుమార్తె ఇంటివద్ద అగ్ని ప్రమాదంలో గాయపడగా, కుటుంబ సభ్యులు విశాఖ కె.జి.హెచ్‌కు తరలించారు. తీవ్ర గాయాలతో ఉన్న ఆమె మంగళవారం సాయంత్రం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. దీంతో నూతన సంవత్సరం వేళ గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. విశాఖలో కేసు నమోదు చేసి పోస్టుమార్టం అనంతరం బుధవారం మృతదేహాన్ని గ్రామానికి తరలించి దహన సంస్కారాలు నిర్వహించారు.

## 3వ తేదీన సత్యదేవుని హుండీల లెక్కింపు




అన్నవరం : తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం తాలూకా హుండీల లెక్కింపు ది.3-1-2020 తేదీన ఉదయం 7-30 ని.లకు లెక్కించుటకు,సదరు సొమ్మును బ్యాంకులో జమ చేయుటకు దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఉత్తర్వులు మేరకు యావన్మంది భక్తులకు,గ్రామస్థులకు తెలియజేయడమైనది.

## జగదీష్‌కు శుభాకాంక్షలు



అనకాపల్లి : నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వర రావుకి శుభాకాంక్షలు తెలియజేయడానికి అధికారులు అనధికారులు తెలుగుదేశం పార్టీ అనకాపల్లి నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు మహిళా సభ్యులు కుల సంఘాలు సేవా సంఘాలు ముఠా వర్కర్స్ ఎన్టీఆర్ మార్కెట్ యార్డ్ గుమస్తాలుకళాసీలు కార్మికులు మహిళా కార్మికులు విద్యార్థులు ఆయన స్వగృహానికి పెద్ద ఎత్తున తరలి వచ్చారు. శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో రైతులు రైతు కూలీలు ప్రజలు పార్టీ శ్రేణులు మహిళా సభ్యులు అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ప్రజా సంక్షేమం అందరికీ అందే విధంగా ప్రభుత్వం క ృషి చేయాలని సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ తెలుగు సాంస్క ృతిక పండగలలో పాల్గొని సాంప్రదాయ కొనసాగించే ఈ విధంగా ప్రజలందరూ కూడా సహకరించి ముందుకు వెళ్లాలని కోరారు ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డాక్టర్ నారాయణ రావు శెట్టి వెంకటరమణ, శెట్టి పైడినాయుడు, మళ్ల సురేంద్ర, కొణతాల శ్రీను, కొణతాల వెంకటసావిత్రి, సుంకర చంటి, పెంటకోట సుబ్బలక్ష్మి, పెంటకోట రాము, అధికారులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**భీమునిపట్నం : నూతన సంవత్సరం సందర్భంగా మంత్రి అవంతి శ్రీనివాస్ కి యువజన విభాగం అధ్యక్షుడు డి.హరి కిరణ్ రెడ్డి, జీరు.వెంకట్ రెడ్డి, ,ఆర్.ప్రభాకర్ నాయుడు, పందిరి.విజయ్ రమణ, వేణుగోపాల్ రెడ్డి, వి.నరేంద్ర, వెంకటేష్‌లు మంత్రికి జ్ఞాపికను అందజేశారు.**

# జనవరి 8 జరగబోయే సమ్మె విజయవంతం చేయండి

### మధ్యాహ్న భోజన కార్మికుల యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు : -గూనూరు వరలక్ష్మి

చోడవరం : ఈ నెల 8న దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెను కార్మికులంతా విజయవంతం చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి బుధవారం పిలుపు నిచ్చారు.స్థానిక విలేఖరులతో ఆమె మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, పథకాన్ని ప్రైవేటు పరం చేయవద్దని, పని భద్రత కల్పించాలని కోరారు. అలాగే రాజకీయ వేధింపులు, అక్రమ తొలగిం పులు ఆపాలని డిమాండ్ చేశారు. అనంతరం స్థానిక విద్యావనరుల కేంద్రంలో ఎం.ఈ.వో పి.అచ్చుతరావుకు కార్మికుల తరపున సమ్మె నోటీసు అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.బుచ్చిరాజమ్మ, బి.లక్ష్మి, అమీనా, చినతల్లి, కె.లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



**ఎం.ఈ.వో పి.అచ్చుతరావుకు సమ్మె నోటీసు అందచేస్తున్న మధ్యాహ్న భోజన పథకం కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు గూనూరు వరలక్ష్మి తదితరులు**

## పెద్దాపురం జోన్‌కు దేవుని ఆశీస్సులే సమాజాభివృద్ధికి నాంది

పెద్దాపురం: దేవుని ఆశీస్సులే సమాజాభివృద్ధికి నాందని క్రీస్తు శాంతి ప్రార్ధనా మందిరం వ్యవస్థాపకులు ఫాస్టర్ రెవెరెండ్ నంగిన సత్యానందం అన్నారు. క్రీస్తు ఆరాధనల్లో భాగంగా నూతన సంవత్సరానికి స్వాగతిస్తూ బుధవారం నిర్వహించిన ప్రేమవిందుకు హాజరైన సుమారు 1500 మంది విశ్వాసులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా క్రిష్టియన్ గాస్పల్ మినిస్ట్రీస్ (సిజిఎం) అధ్యక్షులు నంగిన శామ్యూల్ సుదీప్ అధ్యక్షతన జరిగిన సభలో సత్యానందం మాట్లాడుతూ క్రీస్తు ప్రభువు ఆశీస్సులు ప్రతీ ఒక్కరి మీద ఉండాలని ప్రార్ధనలు చేయాలన్నారు. ఆయన క ృప లేనిది ఏమియూ లేదని ప్రతీ ఒక్కరూ ఆధ్యాత్మిక ప్రార్ధనల్లో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం సుమారు 1500 మందికి ప్రేమవిందు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నంగిన శాంతకుమారి, నంగిన ప్రేమలత, మేరి, బొండల విశాల, రాయవరపు వీరబాబు, లక్కరాజు మున్నీస్వామి, చవ్వాకుల ఈశ్వరరావు, బొండల త్రిమూర్తులుతో పాటు చదలాడ, విరవ, తిరుపతి, దివిలి సంఘాల విశ్వాసులు పాల్గొన్నారు.

## గోవాడ శారదానది వంతెన వద్ద భారీగా ట్రాఫిక్ జామ్

**- 3 కిలో మీటర్లమేర గంటల తరబడి నిలచిపోయిన వాహనాలు, - 108కు తప్పని ట్రాఫిక్ తిప్పలు - ప్రయాణీకులు, వాహనదారుల అవస్థలు**



**చోడవరం రోడ్డులో గజపతినగరం జంక్షన్ వద్ద భారీగా నిలచిపోయిన వాహనాలు**

చోడవరం : చోడవరం- అనకాపల్లి ప్రధాన రహదారిలో గోవాడ శారదానది వంతెనపై గడ్డివాముతో వెళుతున్న ట్రాక్టరు వంతెనకు అడ్డంగా నిలచిపోవడంతో బుధవారం సాయంత్రం భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం కలిగింది. శారదానది వంతెనపై ఒకేసారి గడ్డివాము వాహనం, ఆర్.టీ.సీ బస్ ఎదురుపడి రోడ్డుకు అడ్డంగా ఉండటంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది.గోవాడ షుగర్ ఫ్యాక్టరీకి చెరకులోడుతో వెళుతున్న వాహనాలతో పాటు నూతన సంవత్సరం కావడం, సాయంత్రం వేళ అదే సమయంలో వాహనాల రాకపోకలు పెరగడంతో రోడ్డుకు ఇరువైపులా సుమారు 3 కిలో మీటర్లు మేర రెండు గంటల పాటు వాహనాలు నిలచిపోయాయి. దీంతో అటుగా ప్రయాణిస్తున్న భారీ వాహనాలు, ద్విచక్ర వాహనదారులు, పాదచారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోగులకు అత్యవసర సేవలు అందించే 108 అంబులెన్సుకు ట్రాఫిక్ తిప్పలు తప్పలేదు. మొబైల్ పోలీసులు చేరుకుని ట్రాఫిక్ జామ్ కాకుండా పునరుద్దరించారు. గోవాడ షుగర్ ఫ్యాక్టరీ చెరకు క్రషింగ్ సీజన్‌లో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నప్పటికీ చెరకులోడు వాహనాలకు తోడు, రోడ్లపై గొర్రెల మంద తరలిస్తున్నప్పుడు, గడ్డి వాములోడుతో వాహనాలు వెళుతున్న సమయంలో అప్పుడప్పుడు వాహన దారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పడంలేదు. సంబంధిత అధికారులు ట్రాఫిక్ నియంత్రణకు మరిన్ని చర్యలు చేపట్టాలని వాహనదారులు, పాదచారులు కోరుతున్నారు.

## సింహాద్రి నాథుని దర్శించుకున్న ప్రముఖులు





సింహాచలం : సింహాద్రిపై కొలువు తీరివున్న వరాహా లక్ష్మీనా రసింహ స్వామివారిని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మరియు విశాఖ నార్త్ టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు మొదలగు ప్రముఖులు దర్శించుకున్నారు. సింహగిరికి చేరుకున్న వీరికి అలయ ఈఓ ఎం వేంకటేశ్వర రావు మేళతాళాలు మంగళ వాయిద్యాల నడుమ ఘనస్వాగతం పలకగా అర్చక స్వాములు పూర్ణకుంభంతో ఆహ్వానం పలికారు. తొలుత కప్పస్థంభం ఆలింగనం చేసుకోగా స్వామివారికి తమగోత్రనామాలతో ప్రత్యేక పూజలు చేయించారు. దర్శనాంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. అలయ సహయ కార్యనిర్వాహణాధికారి స్వామివారి శేషవస్త్రంతో సత్కరించి తీర్ధప్రసాదలు అందజేశారు. వీరివెంట పలువురు వైసీపీ టీడీపీ నాయకులు కార్యకర్తలు వీరి వెంట పాల్గొన్నారు.

## ముఠా కళాసీలకు బట్టల పంపిణీ చేసిన కళాసీల అధ్యక్షుడు బర్ల రమణ



సబ్బవరం : నూతన సంవత్సరం 2020 పురస్కరించుకొని సబ్బవరం ముఠా కళాసీల కార్యా లయం వద్ద బుధవారం కళాసీలకు బట్టల పంపిణీ చేశారు. దంగేటి సత్తిబాబు కుమారుడు వాసవి కిరాణా& జనరల్స్ షాపు అధినేత దంగేటి రామప్రసాద్ సొంత నిధులతో సమకూర్చున బట్టలును ముఠా కళాసీల అధ్య క్షుడు బర్ల రమణ ముఖ్య అతిథిగా పాల్గొని సుమారు వందమంది సబ్బవరం ముఠా కళాసీలకు ఆయన చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేశారు. మేము కళాసీల గా ఎన్నో సంవత్సరాలుగా పని చేస్తున్నాము ఏ వ్యాపార సంస్థ అధినేత బట్టలు పంపిణీ చేయలేదు ఈరోజు రామ్ ప్రసాద్ పంపిణీ చేసినందుకు ఎంతో ఆనందదాయకంగా ఉందని అన్నారు ఈ సందర్భంగా బర్ల రమణ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని పాడి పంటలు బాగా పండాలని అన్నారు మరియు సబ్బవరం మండలం వ్యాపార సంస్థ అధినేతలు శ్రేయోబిలాషులకు మిత్రులకు అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో వాసవి కిరాణా&జనరల్స్ షాపు అధినేత దంగేటి రామప్రసాద్ మరియు కళాసీలు తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల లైఫ్ సర్టిఫికేట్‌లు దాఖలు చేయాలి

నర్సీపట్నం : ప్రభుత్వ సర్వీసు పెన్షనర్లు ఫ్యామిలీ పెన్షనర్లు వారి లైఫ్ సర్టిఫికేట్‌లను జీవన్ ప్రమాణ్ యాప్ ద్వారా ఫిబ్రవరి 29వ తేదీలోగా దాఖలు చేయాలని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం డివిజన్ అధ్యక్షులు వి.గజ్జలమ్మ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఈ ధృవీకరణ పత్రాలను ఈ సేవ, మీ సేవ కేంద్రాలు, పింఛన్లదారుల సంఘం కార్యాలయం ద్వారా నమోదు చేసుకోవచ్చునన్నారు. పెన్షన్ల వారి ఆధార్ కార్డు నంబరు, పిపిఒ, ఐడి నంబరు, పెన్షన్ పొందుతున్న బ్యాంక్ ఖాతా నంబరును సంబంధిత కేంద్రాలకు సమర్పించి బయోమెట్రిక్ పద్దతి ద్వారా లైఫ్ సర్టిఫికేట్‌లను దాఖలు చేయాలన్నారు. వేలిముద్రలు పడని వారు ట్రెజరీ కార్యాలయాల్లో ఐరిస్ విధానం ద్వారా దాఖలు చేయాలని, అనారోగ్యంతో బాధపడేవారు ట్రెజరీ అధికారులకు తెలియజేస్తే వారి సిబ్బందితో లైఫ్ సర్టిఫికేట్‌లను ధృవీకరిస్తారని వివరించారు. కేటగిరి-2కు చెందిన వితంతు పింఛన్లు పొందుతున్నావారు, మహిళా పెన్షనర్లు స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి ధృవీకరణ పత్రాలు తీసుకొని నేరుగా ట్రెజరీ కార్యాలయాలకు అందజేయాలని కోరారు.

### ఎన్‌రిచ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో చిన్నారులకు ఆరోగ్యం, సంస్కృత అంశాలు మీద అవగాహన సదస్సు



విశాఖపట్నం: ఎన్‌రిచ్ స్వచ్ఛంద సేవా సంస్థ వారు అగర్వాల్ జివియంసి ప్రైమరీ స్కూల్, నక్కవానిపాలెంలో చిన్నారులకు ఆరోగ్యం, సంస్కృత అంశాలు మీద అవగాహన సదస్సు జరిగింది. మరియు 90మంది పిల్లలకు స్టేషనరీ ఐటమ్స్ మరియు ఆడపిల్లలకు చేతిరుమాళ్ళు (హేండ్ కర్చిఫ్స్) ఇవ్వటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యర్రా రామారావు, డా.పురుషోత్తం విచ్చేశారు. ప్రతి ఏడాది సంవత్సరం చివరి రోజున పిల్లలతో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నామని, అలాగే ఈ సంవత్సరం కూడా వేడుకలు చేశామని ఎన్‌రిట్ సంస్థ తిలక్ పట్నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం పరిమల, డా.పురుషోత్తం, వై.కె.రాజు, స్కూల్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అనకాపల్లి ప్రజలకు రుణపడి ఉంటా

### మాజీ ఎమ్మెల్యే పీలా



అనకాపల్లి : గవరపాలెంలో మాజీ ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈవేడుకలలో నియోజకవర్గ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, హాజరై పీలా గోవింద్‌కు పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అభిమానుల సమక్షంలో కేక్ కట్‌చేసి అందరికీ పంపిణీ చేసారు. ఈసందర్భంగా పీలా మాట్లాడుతూ నాకు రాజకీయ జన్మనిచ్చిన అనకాపల్లి ప్రజలను, కార్యకర్తలకు రుణపడి ఉంటానన్నారు. పీలాకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో మళ్ల సురేంద్ర, కొణతాల శ్రీను, కొణతాల వెంకటసావిత్రి, వేగి గోపీ, గొంతిన శ్రీను, శెట్టి వెంకటరమణ, శెట్టి పైడినాయుడు, బొలిశెట్టి శ్రీను, సుంకర చంటి, తదితరులు ఉన్నారు.

### నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన డా.కందుల నాగరాజు

విశాఖపట్నం : నూతన సంవత్సరం - 2020 పురస్కరించుకొని డాక్టర్ కందుల నాగరాజు చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, దక్షిణ నియోజకవర్గం వైయస్సార్ సిపి నాయకులు డాక్టర్ కందుల నాగరాజు బుధవారం ఉదయం వైకాపా నగర అధ్యక్షులు వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్ ను, వైకాపా రాష్ట్ర అధికార ప్రతినిధి కొయ్య ప్రసాద్రెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. నూతన సంవత్సర శుభ సూచకంగా రజిత వినాయకుని విగ్రహాన్ని బహూకరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## మూడు రాజధానుల పట్ల క్రైస్తవ కులాల సంక్షేమ సంఘం హర్షం




భీమునిపట్నం : సి.ఎమ్ ప్రకటించిన మూడురాజధానుల పట్ల క్రైస్తవ కులాల సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేసారు. రాష్ట్రం అభివ ృద్ధి చెందాలంటే వికేంద్రీకరణ దిశగా వెళ్తున్న జగన్మోహనరెడ్డి కి తమ మద్దతు ఉంటుందని ఆ సంఘ అధ్యక్షుడు కురిడీ సురేష్ బాబు తెలిపారు. స్థానిక భీమిలి ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేఖర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రాభివ ృద్ధి కో పాటుపడుతున్నానని చెప్పుకున్న చంద్రబాబు అధికారం కోల్పోగానే అమరావతి రైతులను రెచ్చగొట్టి, పచ్చ చొక్కాల ప్రయోజనాల కోసం పనిచేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించి చంద్రబాబు రాష్ట్రాభివ ృద్ధి కోసం పనిచేయాలని కోరారు.

## ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన గొలుగొండ వైసీపీ నాయకులు

గొలుగొండ : గొలుగొండ మండలం వైసిపి నాయ కులు బుధవారం నర్సీ పట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమా శంకర్‌గణేష్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్య క్రమంలో మండల వైసిపి నాయకులు లెక్కల సత్య నారాయణ, సుర్ల గిరి బాబు, గండెం ఈశ్వర రావు, పోలిరెడ్డి రాజబాబు, మాకిరెడ్డి కృష్ణం నాయుడు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలియజేస్తున్న గొలుగొండ వైసీపీ నాయకులు

### ఎమ్మెల్యే కన్నబాబురాజు చేతులు మీదుగా

## ఏపిటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

అచ్యుతాపురం : ఆంధ్ర ప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య 2020వ సంవత్సర క్యాలెండర్ ను యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు (కన్నబాబు రాజు) చేతులు మీదుగా బుధవారం ఆయన స్వగృ హంలో ఆవిష్క రించారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు వెంకటేశ్వరరావు, మోటూరు త్రినాథస్వామి, ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, రామశర్మ, గాలి రమేష్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




### వైసీపీ కార్యాలయంలో

## నూతన సంవత్సర వేడుకలు



అనకాపల్లి : పట్టణంలో రింగ్‌రోడ్‌లో వైసీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే గుడివాడ అమర్‌నాద్ పార్టీ నాయకులు కార్యకర్తల సమక్షంలో కేక్ కట్‌చేసి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు.

ఈసందర్భంగా ఎమ్మెల్యే అమర్‌నాధ్‌ను గజమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ శుభాకాంక్షలు తెలిపిన వారిలో పట్టణ అధ్యక్షుడు మందపాటి జానకిరామరాజు, మళ్ల బుల్లిబాబు, పలక రవి, ఆళ్ల నాగేశ్వరరావు, కొణతాల మురళీ కృష్ణ, గొర్లి సూరిబాబు, నారపిన్ని చంద్రశేఖర్, పాలమరశెట్టి మురళీ, సూరిశెట్టిరమణ అప్పారావు, తదితరులు ఉన్నారు.

### ది అడివివరం కో ఆపరేటివ్ బ్యాంక్ క్యాలెండర్ ఆవిష్కరించిన


## స్వరూనందేంద్ర సరస్వతీ స్వామి



సింహాచలం : 72 వ వార్డు పరిధి సింహాచలం మెయిన్ రోడ్డులో గల ది అడివి వరం కో ఆపరేటివ్ బ్యాంక్ 2020 సంవత్సర నూతన క్యాలెండర్ ను విశాఖ శారదా పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ స్వరూపానందేంద్ర సరస్వతి మహా స్వామి చేతులు మీదుగా బుధవారం నాడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ ప్రెసిడెంట్ కర్రి స్వామి డైరెక్టర్ కోరాడ ఈశ్వరరావు గుసిడి శంకర రావు నరవల అప్పారావు కొలుసు రామారావు పాల్గొన్నారు.

### హరికథ పితామహుడు

## ఆదిభట్ల నారాయణ దాసు వర్ధంతి (జనవరి 2)



తెలుగునాట హరికథను ప్రజా మోదమైన సత్ కాలక్షేపంగా మలచి, హరికథా పితా మహునిగా ప్రజల హృదయాల్లో నిలచివున్న ఆదిభట్ల నారాయణ దాసు 1864 ఆగస్ట్ 31న విజయనగరం జిల్లా బలిజిపేట మండలం అజ్జాడ గ్రామంలో జన్మించారు. వీరి తల్లిదండ్రులు లక్ష్మీ నరసమంబ, వెంకటచయనులు. నారాయణ దాసు అసలు పేరు సూర్యనారాయణ. కుటుంబం పేదరికం కారణంగా బాల్యంలో పాఠశాల కి వెళ్ళలేదు. ఐదేళ్ల బాలునిగానే భాగవతం లోని పద్యాలను గడగడ అప్పజెప్పేవారు. తాతగారి ఆదరణలో విద్యను, సంగీతాన్ని నేర్చుకోగలిగారు. ఎఫ్. ఎ మధ్యలో ఆపేసిన వీరు స్వయం క ృషితో ఎక్కువ విషయాలు నేర్చుకున్నారు. తెలుగు, సంస్క ృతం, తమిళం, హిందీ, బెంగాలీ, ఉర్దు, ఆంగ్లం, అరబ్బీ, పారశీక భాషలలో ప్రావీణ్య త సాధించారు. తమ భాషా పటిమతో ఎన్నో గ్రంథాలను రచించారు, అనువదించారు. 1932లో 'ఉమర్ ఖయ్యాం' రుబాయితులను తెలుగు, సంస్క ృత భాషలలోకి అనువదించి తన పాండిత్య ప్రతిభను లోకానికి చాటారు. అంతకు ముందు 1922 లో నవరస తరంగిణి పేరున కవి కాళిదాసు, ఆంగ్ల నాటక రచయిత షేక్స్ పియర్ రచనల్లోని నవరసాలను తెలుగు అనువాదం చేశారు. యక్ష గానాలను, హరికథా ప్రబంధాలను రచించారు. విజయనగర సంస్థానాధీశుల న ఆనంద గజపతి మహారాజు నారాయణదాసు ను తన ఆస్థాన పండితునిగా నియమించుకున్నారు. 1919 లో సంగీత పాఠశాల కు బాధ్యునిగా చేరి 17 ఏళ్ల పాటు విశేషంగా శ్రమించిన నారాయణ దాసు ఆ పాఠశాల నుండి ఎందరో కళాకారులను తెలుగుదేశానికి కానుకగా ఇచ్చి 1936లో పదవీ విరమణ చేశారు.

ఋగ్వేదం లోని వందలాది రుక్కులకు సంగీతాన్ని సమకూర్చి, వాటిని వీణ పై వాయించడం విద్యార్థులకు నేర్పినారట. పుట్టుకతో వచ్చిన అభిరుచులు వీరిని హరికథా రంగంలో వీరికి వీరే సాటి అనిపించేలా చేయగా, హరికథ పితామహునిగా బిరుదాంకితులయ్యారు. కవిత్వం, సంగీతం, నాట్యాలను రంగరించి, తన ప్రతిభతో హరికథ అనే కళారూపాన్ని ఉన్నత శిఖరాలకు తీసుకువెళ్ళారు.

వీరు తెలుగు, సంస్క ృత భాషల్లో సుమారు 20 హరికథలు రచించినట్లు తెలుస్తుంది. ప్రముఖ వయొలిన్ విద్వాంసులు ద్వారం వెంకటస్వామి నాయుడు వీరికి సహా అధ్యాపకులు కాగా, ప్రముఖ గాయకుడు ఘంటసాల వెంకటేశ్వర రావు వీరి విద్యార్థి. ఆదిభట్ల వారు 1945 జనవరి 2 వ తేదీన తనువు చాలించారు.

## ఎన్టీపిసిలో ఘనంగా నూతనసంవత్సర వేడుకులు



పరవాడ: ఎన్టీపిసిలో బుధవారము నూతన సంవత్సర వేడుకులు అంగరంఘ వైభవంగా జరిగాయి. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిజిఎమ్ వి.సుదర్శన్ బాబుహజరై అయనచేతులుమీదగా కేక్ కట్ చేసారు. అనంతరము అందరికీ నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో కంపెనీ జిఎమ్ లు,ఎజిఎమ్ లు, ఎన్టీపిసి ఎంప్లాయిస్ ,పిఅర్వో మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



అచ్యుతాపురం యలమంచిలి ఎమ్మెల్యే యు వి రమణమూర్తి రాజు ( కన్నబాబురాజు )కు బుధవారం ఆయన స్వగృహంలో పూడిమడక వైసిపి నాయకులు, కార్యకర్తలు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## పంచగ్రామల భుసమస్య తీర్చడమే నా ధ్యేయం మంత్రి అవంతి

### పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి



సింహాచలం : 72వ వార్డు సింహాచలం పుష్కరిణీ సత్రంలో బుధవారం నాడు ఏర్పాటు చేసినవైఎస్సార్సీపీ బహిరంగ సభలో టూరిజం శాఖ మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ పంచ గ్రామాల భూసమస్య పరిష్కరించడం నా ధ్యేయంగా పెట్టుకున్నా నని సమస్య పరిష్కారమై చరిత్రలో చిర స్థాయిగా నిలవలనేది నా కోరికని ఇంతకు మించి నాకు ఏమీ అవసరం లేదని దీనిపై జగన్మోహన్ రెడ్డి గారికి సమస్య పరిష్కరించాలని కృత నిశ్చయంతో ఉన్నారని స్వామీజీతో కూడా మాట్లాడమని ఆయనకూడా సానుకూలంగా స్పందించారని కోర్టులో ఉన్నందున సమస్య త్వరగా పరిష్కారం కావాలని కోరుకుంటున్నామని సింహాచలం ప్రాంతవాసుల మరో సమస్య బీఆర్‌టీ ఎస్ పెండింగ్ పనులు కూడా త్వరగా పూర్తి చేయడానికి అధికారులతో చర్చించామని, విశాఖపట్నంను అన్నివిధాల అభివ ృద్ధి చేయడానికి సిఎం జగన్ కృతనిశ్చయంతో ఉన్నారని మన ప్రభుత్వ హయాంలో విశాఖ అన్నివిధాలుగా అభివృద్ధి చెందుతుందని కనుక భూములు ఎవరూ అమ్ముకోవద్దని వీలైతే కొనుకోండి అని అన్నారు ఈ కార్యక్రమానికి ముందు విజినిగిరి పాలెంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు ఈ కార్యక్రమంలో పెందుర్తి ఎమ్మెల్యే అధీప్‌రాజ్ 72 వ వార్డు వైసీపీ నాయకులు కొలుసు ఈశ్వరరావు గంట్ల కిరణ్ బాబు కర్రి సత్తిబాబు లంక సత్తిబాబు దాసరి కనకరాజు నక్కా ఆనంద్ శ్రీనివాస్ వర్మ నందకిషోర్ మంథా కాళిబాబు బెహరా భాస్కరరావుఇతర వైసీపీ నాయకులు అయన వెంట పాల్గొన్నారు.

## ఆన్‌రాక్ కంపెనీ కోసమే విశాఖ రాజధాని

### జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతారాం విమర్శ



అనకాపల్లి : ఆన్ రాక్ కంపెనీ మనుగడ కోసమే ముఖ్యమంత్రి జగన్ మూడు రాజధాని ల ప్రకటనలు చేశారని జై అనకాపల్లి సేన అధ్యక్షుడు కొణతాల సీతా రాం విమర్శించారు. బుధవారం స్థానిక నెహ్రూ చౌక్ జంక్షన్ లో నిర్వహించిన న్యూ ఇయర్ వేడుకల లో సీతారాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశాఖ లో ని ఏజెన్సీలో నిక్షిప్తం ఐన బాక్సైట్ ఖనిజాన్ని దోచుకొని ఆన్ రాక్ కంపెనీకి తరలించాలని కుట్రలో భాగంగానే విశాఖ ను పరిపాలన రాజధాని గా ప్రకటించేందుకు ముఖ్యమంత్రి జగన్ పావులు కదుపుతున్నారు అని విమర్శించారు. రాష్ట్రానికి కావాల్సింది ఒక్క రాజధాని, అన్ని జిల్లాల అభివ ృద్ధి అని అన్నారు. గత టిడిపి హయాంలో రైతుల సమస్యలపై ఢిల్లీ లో ఆందోళన చేశామని, రాష్ట్రానికి బడ్జెట్ లో కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ కలిసి తమ నిరసన తెలియజేశామని అదే తరహాలో ఎప్పుడు రాజధాని కోసం మరొకసారి ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధమని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి కాబోయే ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అని రాష్ట్రానికి పవన్ కళ్యాణ్ సేవలు ఆవశ్యమని ప్రజలు గుర్తించారు అని అన్నారు. ముఖ్యమంత్రి జగన్ తుగ్లక్ పాలన కు వ్యతిరేకంగా అనకాపల్లి సేన తరపున ప్రజా పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం స్థానికులకు, అభిమానుల కు, జై అనకాపల్లి సేన 2020 క్యాలెండర్ పండ్లును సీతారాం చేతులు మీదుగా పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొణతాల వెంకటరావు, ఉత్తాడ రామరాజు, దాడి బుజ్జి, షేక్ ఉమర్, సురభీ హరీష్, గల్లా వినోద్, రాజనాల శ్రీకాంత్, డాన్ శ్రీను, సతీష్, బొడ్డేడ మధు, కాండ్రేగుల కిరణ్, పెంటకోట అరవింద్, పెంటకోట దామోదరరావు, ట్రావెల్స్ శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## జగన్‌తోనే ఆర్టీసి కార్మికుల దశాబ్ధాల కల సాకారం

### నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమాశంకర్‌గణేష్

నర్సీపట్నం : రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి వల్లే ఆర్టీసి కార్మికుల దశాబ్ధాల కల సాకారమైందని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. బుధవారం సాయంత్రం నర్సీపట్నం ఆర్టీసి కాంప్లెక్స్ ఆవరణలో ఆర్టీసి కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జనవరి 1 నుంచి ఆర్టీసి సిబ్బంది మొత్తం ప్రజారవాణా శాఖ ఉద్యోగులుగా మారారన్నారు.

దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా ముఖ్యమంత్రి జగన్ ఆర్టీసి సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. ఆర్టీసి ఉద్యోగులు ప్రజారవాణాశాఖ సిబ్బందిగా మారిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు వర్తించే సదుపాయాలన్ని వీరికి వర్తించనున్నాయన్నారు.

పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు ఆర్టీసిని ప్రభుత్వం విలీనం చేయడం జరిగిందన్నారు.

అనంతరం కాంప్లెక్స్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చింతకాయల సన్యాసిపాత్రుడు, ఆర్టీసి డిఎం సూర్యపవన్‌కుమార్, ఆర్టీసి కార్మిక నేతలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.



# విశాఖలో నూతన సంవత్సర వేడుకల దృశ్యమాలిక











## 'సీఎం జగన్‌కి ఆజన్మాంతం రుణపడి ఉంటాం'



విజయవాడ: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఏపీఆర్టీసీ సిబ్బందిని ప్రభుత్వంలో విలీనం చేసింది. నూతన సంవత్సరం మొదటి రోజు (జనవరి 1) నుంచి ఇది అమల్లోకి వచ్చేలా మంగళవారం ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిన విషయం తెలిసిందే. అయితే దీనిపై బుధవారం విజయవాడలో ఆర్టీసీ కార్మికులు డిపోల వద్ద సీఎం వైఎస్ జగన్ చిత్రపటానికి పాలాభిషేకాలు చేశారు. కార్మికులంగా హర్షం వ్యక్తం చేశారు. కేట్ కట్ చేసి, స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి తమ చిరకాల స్వప్నం నెరవేర్చిన సీఎం జగన్‌కి కార్మికులు జేజేలు పలికారు. దశాబ్దాల కల సాకారం చేసి కార్మికుల బతుకులకు భరోసా కల్పించిన సీఎం జగన్ కలకాలం వర్ధిల్లాలని కార్మికులు నినాదాలు చేశారు. వేలాది కుటుంబాల్లో వెలగులు నింపిన సీఎం జగన్‌కి ఆజన్మాంతం రుణపడి ఉంటామని ఆర్టీసీ కార్మికులు ప్రతిజ్ఞ చేశారు. జనవరి ఒకటో తేదీని కార్మికులు 'ఆర్టీసీ పండుగ'గా అభివర్ణించించారు. ఈ సంబరాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు దేవినేని అవినాష్, బొప్పనభవకుమార్ పాల్గొని.. ఆర్టీసీ కార్మికులను అభినందించారు. ఈ సందర్భంగా దేవినేని అవినాష్ మాట్లాడుతూ.. పాదయాత్రలో ఇచ్చిన మాటమీద నిలబడ్డ మడమతిప్పని నేత సీఎం వైఎస్ జగన్ అని ప్రశంసించారు. వైఎస్ జగన్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి చేపట్టిన నుంచే ఆంధ్రప్రదేశ్‌లో స్వర్ణయగం మొదలైందని అవినాష్ తెలిపారు. బొప్పన భవకుమార్ మాట్లాడుతూ.. ఏడాది గడవక ముందే ఇచ్చిన హామీలు నెరవేర్చిన ఘనత సీఎం వైఎస్ జగన్ సొంతమని కొనియాడారు.

## నూతన సంవత్సర వేడుకలు



కంచరపాలెం : ఉన్నత చదువులు, ఇతర వ్యాపారాల నిమిత్తం ఉద్యోగావకాశాల వలన, ఈనాడు కుటుంబ సభ్యుల సంఖ్య తగ్గి, తల్లి దండ్రులే నివాసముంటున్న పరిస్థితు ఏర్పడ్డాయని దింతో కుటుంభాల మద్య సంబంధాలు సన్నగిలుతున్నాయని అటువంటి తరుణంలో సేవా, స్నేహ బృందాల ప్రాధాన్యత పెరిగిందని, శ్రీ గౌరీ విజ్ఞ్యాన వ్యవస్థాపకు బి .అప్పారావు పెర్కొన్నారు . ఈమేరకు గ్రేటర్ విశాఖ 41 వ వార్డు సుభాష్ నగర్ వద్ద శ్రీ లక్ష్మీ నారాయణ మహిళా మండలి ఆధ్వర్యంలో బుదవారం ఉదయం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకల్లో పాల్గున్న ఆయన విజయనగరం జిల్లాకి చెందిన కొణతాల దుర్గమ్మ చెల్లయ్య బి.శెట్టి రాము , కాళ్ళ ఈశ్వరావు లక్ష్మీ , దంపతులను బి.శెట్టి జగ్గయమ్మ , బీశెట్టి .నూకరత్నం , కాళ్ళ పార్వతమ్మ తదితరులను సత్కరించారు . ఇటివలే ఎపి ట్రాన్స్ కో జరిగిన ఎంపికలో ఎపి ట్రాన్స్ కో ఎ .ఈ గా ఎంపికైన ఆడారి హేమతరనుకూడా సన్మానించారు. బీశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండలి అధ్యక్షులు శ్రీశెట్టి భవాని, కంచరపాలెం- సిద్ధార్థనగర్ శ్రీ గౌరి సేవా సంఘం అధ్యక్షులు దాడి సూర్య ప్పారావు, మాజీ అధ్యక్షులు కొణతాల సూర్యనారాయణ, వెలగ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## వసూళ్లు రూ. లక్ష కోట్లు దాటేశాయ్!




న్యూఢిల్లీ: ఆర్థిక మందగమనం నెలకొన్నా జీఎస్టీ వసూళ్లు వరుసగా రెండో నెల డిసెంబర్‌లోనూ రూ. లక్ష కోట్లు దాటాయి. 2018 డిసెంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ. 97,276 కోట్లు కాగా గడిచిన ఏడాది డిసెంబర్‌లో పన్ను వసూళ్లు 16 శాతం వ ృద్ధితో రూ. 1.03 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక 2019 నవంబర్‌లో జీఎస్టీ వసూళ్లు రూ. 1,03,492 కోట్లుగా నమోదయ్యాయి. జీఎస్టీ వసూళ్లలో అరుణాచల్‌ప్రదేశ్‌లో ఏకంగా 124 శాతం వ ృద్ధి నమోదైందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వెల్లడించింది. నాగాలాండ్‌లో 88 శాతం, జమ్ము కశ్మీర్‌లో 40 శాతం మేర జీఎస్టీ వసూళ్లు పెరిగాయని తెలిపింది. ఇక గత నెలలో వసూలైన జీఎస్టీలో రూ. 19,962 కోట్లు సీజీఎస్టీకాగా, రూ. 26,792 కోట్లు ఎస్‌జీఎస్టీ, రూ. 48,099 కోట్లు ఇంటిగ్రేటెడ్ జీఎస్టీగా ఆర్థిక మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది.

**చదవండి...**
**చదవించండి..**
**విజయభాను**



2020 నూతన సంవత్సరం అందరికీ మంచి జరగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు ఉత్తర నియోజకవర్గం సంఘ సేవకులు బంగార్రాజు తెలియజేశారు ఈ సందర్భంగా 2020 నూతన సంవత్సరం సందర్భంగా 39వ వార్డు తేనేటినగర్ లో కేకును కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రసవేశపెట్టిన పథకాలన్నీ ఈ ఏడాది జనవరి నుంచి ప్రారంభం కానున్నాయనిఈ అవకాశాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## విజయ్ మాల్యాకు షాక్

### ఆస్తుల విక్రయానికి బ్యాంకులకు కోర్టు గ్రీన్ సిగ్నల్



ముంబై: బ్యాంకులకు వేల కోట్ల రుణాలు ఎగ్గొట్టి లండన్‌లో తలదాచుకున్న ప్రముఖ వ్యాపారవేత్త విజయ్ మాల్యాకు ప్రత్యేక కోర్టు గట్టి షాకిచ్చింది. విజయ్ మాల్యా ఆస్తులను విక్రయించడానికి బ్యాంకులకు అనుమతి ఇచ్చింది. మాల్యా ఆస్తుల విక్రయానికి బ్యాంకులకు కోర్టు గ్రీన్ సిగ్నల్.. మాల్యా ఆస్తుల విక్రయానికి బ్యాంకులకు కోర్టు గ్రీన్ సిగ్నల్.. రుణాలను ఇచ్చి నష్టపోయిన బ్యాంకులు, జప్తులో ఉన్న ఆయన ఆస్తులను అమ్మి తమ సొమ్మును రికవరీ చేసుకోవడానికి అనుమతించినట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) వర్గాలు వెల్లడించాయి. మనీలాండరింగ్ కేసులను విచారించే ముంబైలోని ప్రివెన్షన్ ఆఫ్ మనీ లాండరింగ్ యాక్ట్ న్యాయస్థానం ఈ విధంగా ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించిన బ్యాంకులు బాంబే హైకోర్టులో అప్పీలు చేసుకునేందుకు వీలుగా తమ తీర్పును జనవరి 18 వరకు వాయిదా వేసినట్లు కోర్టు స్పష్టం చేసింది. వడ్డీతో సహా రాబట్టేందుకు బ్యాంకులు.. వడ్డీతో సహా రాబట్టేందుకు బ్యాంకులు.. కాగా,తమకు రావాల్సిన రూ.6203.35 కోట్ల మొత్తాన్ని 2013 నుంచి 11.5శాతం వడ్డీతో సహా రాబట్టేందుకు విజయ్ మాల్యా ఆస్తులను విక్రయించడానికి అనుమతించాల్సిందిగా బ్యాంకులు ఇప్పటికే కోర్టును కోరాయి. అయితే, జప్తు చేసిన మాల్యా ఆస్తులను ఎస్బీఐ నేతృత్వంలోని బ్యాంకుల కన్సార్టియం విక్రయించుకోవడానికి తమకేమీ అభ్యంతరం లేదని గత ఫిబ్రవరిలో సంబంధిత న్యాయస్థానానికి తెలిపింది. ఈ నేపథ్యంలో బ్యాంకుల అభ్యర్థనలను పరిగణలోకి తీసుకున్న ప్రత్యేక న్యాయస్థానం.. తాజాగా ఈ మేరకు తీర్పు వెల్లడించింది. కాగా, జప్తు చేసిన ఆస్తులు ముఖ్యంగా షేర్ల వంటి సెక్యూరిటీల రూపంలో ఉన్నట్లు అధికారులు వెల్లడించారు. మాల్యా తరపున హాజరైన సీనియర్ న్యాయవాది అమిత్ దేశాయ్ మాట్లాడుతూ.. యూబీహెచ్‌ఎల్ ఆస్తులకు సంబంధించి షేర్ల అటాచ్‌మెంట్ ఎత్తివేయాలని కోర్టు ఆదేశించినట్లు తెలిపారు. కోర్టు ఆదేశాల కాపీ వచ్చిన తర్వాత ఈ విషయంపై స్పష్టత వస్తుందని చెప్పారు. గత ఏడాది జనవరి 5న విజయ్ మాల్యాను పరారీలో ఉన్న ఆర్థిక నేరస్తుడిగా ప్రత్యేక న్యాయస్థానం ప్రకటించిన విషయం తెలిసిందే. మాల్యా ఆస్తులను కూడా స్వాధీనం చేసుకోవాలని దర్యాప్తు సంస్థలను ఆదేశించింది.

## ఫిబ్రవరి 29 లోగా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించాలి

**ఖజానా ఉపసంచాలకులు టి. శివరామ ప్రసాద్**

విశాఖపట్నం: పింఛనుదారులు ఫిబ్రవరి 29 తేదీలోగా తమ యొక్క జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) లను ఉప ఖజానా కార్యాలయం, మీ సేవ, లేదా పింఛనుదారులు సంఘం ద్వారా గానీ సమర్పించవచ్చున్నారు. అనారోగ్య పరిస్థితుల్లో కదలలేని స్థితిలో ఉన్న వారు వారి సమాచారం సంబంధిత ట్రెజరీ కార్యాలయానికి తెలియజేస్తే వారి వద్దకు కార్యాలయ సిబ్బంది వెళ్లి జీవన ప్రమాణ పత్రం స్వీకరిస్తారని ఆయన తెలిపారు.

## వాళ్లే వ్యతిరేకిస్తున్నారు: పెద్దిరెడ్డి



తిరుపతి : ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో ఎనభై శాతం పూర్తి చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిది అని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. ఆర్థిక ఇబ్బందులు ఉన్నా.. ఇచ్చిన మాట తప్పకుండా హామీలను అమలు చేస్తున్న ప్రభుత్వం తమదని పేర్కొన్నారు. ఉగాది రోజు 25 లక్షల ఇళ్ళ పట్టాలను అందిస్తామని వెల్లడించారు. బుధవారమిక్కడ ఆయన మాట్లాడుతూ... మూడు రాజధానుల ఆలోచన మంచిదని.. అమరావతిలో రియల్ ఎస్టేటు వ్యాపారం చేసేవాళ్లే దీనిని వ్యతిరేకిస్తున్నారని విమర్శించారు. రాజధాని అంశంపై కమిటీలు అందిం?చిన నివేదిక గురించి అసెంబ్లీలో చర్చించి నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. 'రాయలసీమ నుంచి వచ్చిన ముఖ్యమంత్రులు అందరూ హైదరాబాదునే అభివ ృద్ధి చేశారు. నిజానికి రాజధానితో పదిశాతం ప్రజలకు మాత్రమే పని ఉంటుంది. కోర్టులతో కూడా పదిశాతం ప్రజలకు మాత్రమే పని. మూడు రాజధానుల ఆలోచన ఎంతో మంచిది. రాయలసీమ వాసులంతా ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలపాలి. రాజధాని అంశంలో ఇకనైనా కార్మికుల పోరాటాలు, ధర్నాలు పక్కన పెట్టాలి'అని మంత్రి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

## వేద గ్రూపు క్యాలెండర్ ఆవిష్కరణ ..




కంచరపాలెం : నూతన ఏడాది 2020 వేద గ్రూపు క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం మర్రిపాలెం పంజాబ్ హోటల్ జంక్షన్ శుభం కల్యాణ మండపంలో జరిగింది .ఈ మేరకు వేద గ్రూప్ సిఇఓ గోవిందరావు విచ్చేసి క్యాలెండర్ ఆవిష్కరణ చేపట్టారు .ఈ వ్యవస్థ ప్రారంభించి నాలుగేళ్ల వ్యవధి కాలంలో ఏడాది చివరి రోజున మా సిబ్బంది సమక్షంలో కాలెండర్ ఆవిష్కరిస్తామని ఈ సందర్భంగా పేర్కొన్నారు .అదే విధంగా సిబ్బంది కుటుంబ సభ్యుల సమక్షంలో వారితో ఏడాదిలో ఒకరోజు సంతోషంగా గడిపే విధముగా ఈ తరహా కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు అదేవిధంగా వచ్చే ఏడాది మా వ్యవస్థలో సుమారు 100 మంది సిబ్బంది కి పైగా వారితో సమావేశం ఏర్పరచి నూతన సంవత్సర వేడుకలు జరుపుతామన్నారు.

ఈ సందర్భంగా క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కేక్ కట్ చేసి సిబ్బందికి పంచి పెట్టారు. కార్యక్రమంలో వేద గ్రూప్ మేనేజింగ్ డైరెక్టర్ బి హేమ, ఈ ఓ ఎన్ దేవి మరియు సిబ్బంది పాల్గొన్నారు .

## డ్రంక్ అండ్ డ్రైవ్ 3148 మందిపై కేసులు

హైదరాబాద్: డిసెంబర్ 31 సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా 239 డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించామని పోలీసులు తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలకు సంబంధించి హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 951 కేసులు నమోదు చేశామని తెలిపారు. సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో 873, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలో 281 కేసులు నమోదైనట్టు వివరించారు. తెలంగాణవ్యాప్తంగా 3148 కేసులు నమోదయ్యాయని, డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టుల్లో పట్టుబడిన వారిలో ఒక మహిళ, 3,147 మంది పురుషులు ఉన్నారని వివరించారు. హైదరాబాద్ పోలీసు కమిషనరేట్ పరిధిలో అత్యధికంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదయ్యాయని వెల్లడించారు.

## తిరుమలలో సామాన్య భక్తులకే పెద్దపీట

### టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి



విజయవాడ: ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో రాష్ట్రం సుభిక్షంగా కలకలం కొనసాగాలని టీటీడీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఆయన బుధవారం గవర్నర్‌ను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. తిరుమలలో సామాన్య భక్తులకే అధిక ప్రాధాన్యత ఇస్తామని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరికి త్వరితగతిన స్వామివారి దర్శన భాగ్యం కలిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. నూతన సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడి దేశ ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. అలాగే వైకుంఠ ఏకాదశి నుంచి తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికీ స్వామివారి లడ్డూ ప్రసాదం ఉచితంగా అందించబోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. సంక్షేమ పథకాలతో సీఎం జగన్‌కు వస్తున్న జనాదరణను చూసి టీడీపీ ఓర్వలేకపోతోందని అందుకే రైతుల పేరుతో రాజధాని డ్రామా ఆడుతోందని మండిపడ్డారు. అమరావతిలో బినామీ పేర్లతో కొన్న భూములకు విలువ పడిపోతుందన్న భయంతో కుట్ర రాజకీయాలు చేస్తోందని వైవీ సుబ్బారెడ్డి విమర్శించారు. రాష్ట్రాన్ని రెండు లక్షల కోట్ల అప్పుల్లోకి నెట్టిన ఘనుడు చంద్రబాబు అని మండిపడ్డ ఆయన టీడీపీ భూముల కోసం లక్ష కోట్లు పెట్టి అభివ ృద్ధి చేయాలా అని వ్యాఖ్యానించారు. అన్ని ప్రాంతాలు అభివ ృద్ధి చెందాలని ముఖ్యమంత్రి భావిస్తుంటే, ఒక్క ప్రాంతానికే పరిమితం చేయాలని ప్రయత్నిస్తోందన్నారు. రాష్ట్రంలో రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పెద్దపీట వేశారన్నారు. రాజధాని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, కచ్చితంగా న్యాయం చేస్తామన్నారు. కమిటీ నివేదిక వచ్చాక అందరికీ న్యాయం జరిగేలా నిర్ణయం ఉంటుందని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. కాగ అంతకు ముందు టీటీడీ ఛైర్మన్... రాజ్ భవన్‌లో గవర్నర్ బీబీ హరిచందన్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. స్వామివారి కేలండర్, ప్రసాదాలను అందచేశారు. టీటీడీ అర్చకులు గవర్నర్‌కి వేదాశీర్వాదం అందించారు.


## సీఎం జగన్‌కు టీటీడీ వేద పండితుల ఆశీర్వచనాలు

తాడేపల్లి : నూతన సంవత్సరం సందర్భంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి టీటీడీ అర్చకులు ఆశీర్వచనాలు అందించారు. తాడేపల్లిలోని నివాసంలో ముఖ్యమంత్రికి వేదపండితులు ఆశీర్వచనాలు ఇచ్చి శ్రీవారి తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలను అందచేశారు. ఈ కార్యక్రమంలో టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, దేవాదాయా శాఖ మంత్రి వెలంపల్లి శ్రీనివాస్, ఎమ్మెల్యే మల్లాది విష్ణు తదితరులు పాల్గొన్నారు.

**శ్రీవారి భక్తులకు ఉచిత లడ్డూ**

2020 ఆంగ్ల నూతన సంవత్సరంలో శ్రీవారిని దర్శించుకున్న ప్రతి ఒక్కరికి ఉచిత లడ్డూను అందచేయాలని టీటీడీ నిర్ణయించింది. ప్రస్తుతం అలిపిరి, శ్రీవారి మెట్లు మార్గాల నుంచి కాలినడకన తిరుమల వచ్చే భక్తులకు మాత్రమే ఒక ఉచిత లడ్డూను టీటీడీ అందచేస్తోంది. ఆ మేరకు ప్రతి రోజు 20వేల లడ్డూలను అందిస్తోంది. నూతన ప్రతిపాదనలో భాగంగా తిరుమలకు వచ్చే ప్రతి భక్తుడికి ఒక లడ్డూను ఉచితంగా అందచేయనుంది. ఈ విధానాన్ని వైకుంఠ ఏకాదశి సందర్భంగా జనవరి 6 నుంచి అమలులోకి తీసుకురానుంది.





**టీటీడీలో మరో ఆరు నెలలు సమ్మె నిషేధాజ్ఞలు**

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో అత్యవసర విభాగాల్లో పనిచేసే సిబ్బంది మరో ఆరు నెలల పాటు సమ్మె చేయడాన్ని నిషేధిస్తూ దేవాదాయ శాఖ కార్యదర్శి నిన్న (మంగళవారం) ఉత్తర్వులిచ్చారు. టీటీడీలో ప్రతి ఆరు నెలలకొకసారి ఇలా సమ్మెను నిషేధిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇవ్వడం సాధారణంగా జరిగే ప్రక్రియ.

## కొత్త ఏడాదిలో వంట గ్యాస్ భారం



ముంబై: కొత్త ఏడాదిలో వంట గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ బండ భారం పడింది. నాన్ సబ్సిడీ ( సబ్సిడీ లేని) వంట గ్యాస్ సిలిండర్ ధరను పెంచుతున్నట్టు ప్రభుత్వ రంగ చమురు సంస్థలు తాజాగా ప్రకటించాయి. పెరిగిన ధరలు జనవరి 1నుంచే అమల్లోకి వచ్చాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సమాచారం ప్రకారం14.2 కిలోల సిలిండర్ న్యూఢిల్లీలో రూ. 19, ముంబైలో రూ. 19.50, ఇతర ప్రాంతాల్లో రూ. 20 వరకూ భారం పడనుంది. దీంతో వరుసగా ఐదో నెలలో సబ్సిడీ గ్యాస్ సిలిండర్ ధర పెరిగినట్లయింది. గత ఏడాది ఆగస్టునుంచి ఈ ఐదు నెలల వ్యవధిలో గ్యాస్ సిలిండర్ ధర రూ. 140 పెరిగినట్లయింది. తాజా పెంపు తరువాత ప్రస్తుతం న్యూఢిల్లీలో రూ. 684గా ఉన్న సిలిండర్ ధర రూ. 714కు చేరింది. ముంబైలో రూ. 895కు పెరిగింది. ఇక కోల్కతాలో రూ. 747, చెన్నైలో రూ. 734గా వుండనుంది పెంచిన ధరలు తక్షణం అమలులోకి వస్తాయని ఐఓసీఎల్ వెల్లడించింది. ఇదే సమయంలో 19 కిలోల బరువుండే కమర్షియల్ సిలిండర్ ధర ఢిల్లీలో రూ. 1,241, ముంబైలో రూ. 1,190గా ఉందని ఇండియన్ ఆయిల్ పేర్కొంది.

## వన్డే, టీ20 జట్టు సారథిగా ఎంఎస్ ధోని

న్యూఢిల్లీ: యావత్ క్రికెట్ ప్రపంచం టీమిండియా పరుగుల యంత్రం విరాట్ కోహ్లి నామస్మరణతో మునిగితేలుతుండటంతో ఎంఎస్ ధోని ప్రాశస్త్యం రోజురోజుకి తగ్గిపోతుందని అతడి ఫ్యాన్స్ నిరాశకు గురువుతున్నారు. అయితే అతడు సాధించిన విజయాలు, ఘనతలను వెలికి తీస్తూ ఈ దశాబ్దపు అత్యుత్తమ ఆటగాళ్ల జాబితాలను మాజీ క్రికెటర్లు, పలు సంస్థలు వెల్లడిస్తున్నాయి. ఇప్పటికే ఈ దశాబ్దపు ఆస్ట్రేలియా వన్డే కెప్టెన్‌గా ధోనిని ఎంపిక చేస్తూ క్రికెట్ ఆస్ట్రేలియా ఆసక్తికర నిర్ణయాన్ని ప్రకటించింది. దీనిపై జార?ండ్ డైనమెట్ ఫ్యాన్స్ అమితానందం వ్యక్తం చేశారు. తాజాగా వారికి మరింత జోరు కలిగించే వార్త ప్రముఖ క్రీడా ప్రసార సంస్థ ఈఎస్‌పీఎన్ తెలిపింది. ఈఎస్‌పీఎన్ క్రిక్‌ఇన్‌ఫో ప్రకటించిన ఈ దశాబ్దపు వన్డే, టీ20 జట్లకు సారథిగా ఎంఎస్ ధోనిని ఎంపిక చేసింది. అయితే టెస్టు జట్టుకు సారథిగా విరాట్ కోహ్లి వైపే మొగ్గు చూపింది. 23 మంది సభ్యులతో కూడిన ప్యానెల్ పలు అంశాలను పరిగణలోకి తీసుకుని టెస్టు, వన్డే, టీ20 జట్లను ప్రకటించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ దశాబ్దంలో ఆరేళ్లకు పైగా ఆడి ఉండి లేక కనీసం 50 టెస్టులైనా ఆడిన ఆటగాళ్ల ప్రదర్శనను పరిగణలోకి తీసుకుని టెస్టు జట్టును ప్రకటించినట్టు ఈఎస్‌పీఎన్ తెలిపింది. అదేవిధంగా కనీసం 75 వన్డేలు, 100 టీ20 మ్యాచ్‌లు ఆడిన ఆటగాళ్ల రికార్డులను ద ృష్టిలో ఉంచుకుని ఆటగాళ్లను ఎంపిక చేసినట్లు వివరించింది. ఇక టెస్టు జట్టులో కోహ్లితో పాటు టీమిండియాకు చెందిన మరో ఆటగాడు రవిచంద్రన్ అశ్విన్ మాత్రమే చోటు దక్కించుకున్నాడు.












VIJAYABHANU - Visakhapatnam

Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS PVT. LTD.,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 Phone : 2564353, Fax : 0891-2569004 e-mail: vijayabhanudaily@gmail.com